ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

సంపుటి-1 | సంచిక - 56 | మంగళవారం 25 నవంబర్ 2025 | పేజీలు - 8 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +





మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

# స్మార్ట్ ఫ్యామిలీ కార్డు

- కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు...
- అన్ని వివరాలతో అమలుకు సన్నద్ధం...
- జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డు జారీ...
- ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌అమలు
- ప్రభుత్వ సేవలు అందజేసేందుకు సులువు
- అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు...



**అమరావతి, నవంబర్ 24 :**

రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని, వచ్చే ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలి.ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికం గా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలి. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలి. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలి. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దు. (మిగతా 2లో)

## పిల్లలకు ఇంట్లో నుంచే
# మార్పు మొదలవ్వాలి

- మార్కులు తక్కువ వస్తే తప్పుడు నిర్ణయాలు వద్దు..
- జీవితంలో పోరాడి ముందుకు సాగాలి...
- మహిళలను గౌరవిస్తేనే సమాజం బాగుంటుంది..
- మా ప్రభుత్వం బాధ్యతగా పని చేస్తోంది...
- మంత్రి నారా లోకేష్...



**విజయవాడ, నవంబర్ 24 :**

నైతిక విలువలు, సమాజంలో మార్పుకు సంబంధించి సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావును తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈరోజు (సోమవారం) తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విలువలు, విద్యా సదస్సులో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. చాగంటికి క్యాబినెట్ (మిగతా 2లో)

## రూపాయి పతనంపై మండిపడ్డ
# కాంగ్రెస్

### మోడీ విమర్శల వీడియోను పోస్ట్ చేసిన జైరామ్

**న్యూ ఢిల్లీ, నవంబర్ 24 :**

అమెరికా డాలర్‌తో పోలిస్తే.. రూపాయి విలువ దారుణంగా పడిపోతుంది. శుక్రవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 89 రూపాయలకి పడిపోయింది. రూపాయి విలువ రికార్డు స్థాయిలో అత్యంత కనిష్ట స్థాయికి పడిపోవడంతో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేసింది. 2013 యుపిఎ హయాంలో రూపాయి విలువ పడిపోవడంతో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో కాంగ్రెస్ కూడా మోడీపై మండిపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి



విలువ నిరంతరం పతనం అవుతూనే ఉంది. ఇప్పుడు అది 90 రూపాయల కనిష్ట స్థాయిని దాటబోతోంది. 2013 జూలైలో తాను చెప్పింది ప్రధానికి గుర్తుందా అని అప్పుడు మోడీ అన్న వీడియోను సోమవారం ఎక్స్ (మిగతా 2లో)

## దిగివచ్చిన
# మావోలు

- ఆయుధాలు వీడుతామని ప్రకటన..
- కూంబింగ్ చర్యలు ఆపాలని షరతులు



2లో

## అంగరంగ వైభవంగా
# రథోత్సవం




**తిరుపతి, నవంబర్ 24 :**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం రథోత్సవం ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించారు. తిరువీధులు గోవిందన నామస్మరణతో మారు మ్రోగాయి. అడుగడుగున భక్తాదులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారికి రథ మండపంలో

## సుప్రీం ప్రధాన న్యాయమూర్తిగా
# జస్టిస్ సూర్యకాంత్

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ముర్ము
- హాజరైన పలు దేశాల న్యాయమూర్తులు



**న్యూ ఢిల్లీ, నవంబర్ 24 :**

భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో (మిగతా 2లో)

## సుందరగిరి నరసింహస్వామికి
# పవన్‌కళ్యాణ్ పూజలు

- ఏలూరు జిల్లాలో డిప్యూటి సిఎం పర్యటన..
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



**ఏలూరు, నవంబర్ 24 :**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏలూరు జిల్లాలోని కొయ్యలగూడెం, ద్వారకాతిరుమల మండలాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. ప్రత్యేక విమానంలో రాజమండ్రి చేరుకున్న ఆయన అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొయ్యలగూడెం మండలం రాజవరం చేరుకున్నారు. పొంగుటూరు లక్కవరం మధ్య నిర్మిస్తున్న రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు డిప్యూటీ సీఎంకు వినతి పత్రాలు అందించారు. అనంతరం ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురానికి చేరుకొని సుందరగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు అధికారులు, ఆలయ సిబ్బంది పూర్ణ కుంభంతో ఆలయ (మిగతా 2లో)

# పులివెందులకు జగన్

### జగన్ మూడురోజుల టూర్ షెడ్యూల్ విడుదల చేసిన వైసీపీ

**తాడేపల్లి, నవంబర్ 24 :**

ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ రేపు మరోసారి తన సొంత నియోజకవర్గం పులివెందులకు వెళ్తున్నారు. ఇప్పటికే వరుస టూర్లతో బిజీగా ఉంటున్న జగన్.. పులివెందులలో పలు కార్యక్రమాలు ప్లాన్ చేసుకున్నారు. వీటికి హాజరయ్యేందుకు బయలుదేరి వెళ్తున్నారు. జగన్ మూడు రోజుల టూర్ కు సంబంధించిన షెడ్యూల్ ను వైసీపీ అధికారికంగా విడుదల చేసింది.రేపు (మంగళవారం) సాయంత్రం 4 గంటలకు వైఎస్ జగన్ పులివెందుల చేరుకుని క్యాంప్ ఆఫీస్‌లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. అనంతరం రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. ఎల్లుండి (బుధవారం) ఉదయం 9గంటలకు



పులివెందుల వాసవి ఫంక్షన్ హాల్‌లో జరిగే వివాహానికి జగన్ హాజరవుతారు. అక్కడి నుంచి బ్రహ్మణపల్లి చేరుకుని అరటి తోటలను పరిశీలించి అక్కడే అరటి రైతులతో మాట్లాడతారు. (మిగతా 2లో)

## ప్రభుత్వ అన్ని శాఖలు, సత్యసాయి ట్రస్టు సమిష్టి కృషితోనే
# బాబా శతజయంతి విజయవంతం

- అన్ని శాఖల పనితీరు ప్రశంశనీయం...
- దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందేలా పనితీరు..
- జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్..
- భద్రతా ఏర్పాట్లు అత్యుత్తమం
- 5వేల మంది పోలీసుల పనితీరు అభినందనీయం..
- జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్

**పుట్టపర్తి, నవంబర్ 24 :**

ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు, శ్రీ సత్యసాయి ట్రస్టు సమిష్టిగా శ్రమించడం తోనే భగవాన్ శ్రీ సత్యసాయి శత జయంతి మహోత్సవాన్ని ఇంత ఘనంగా విజయ వంతం చేయగలిగామని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తిలోని సాయి అరామంలో జిల్లాకలెక్టర్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌లు పలు శాఖల అధికారులతో సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జయంతి మహోత్సవ వేడుకల్లో ప్రతి శాఖ అధికారి బాగా కష్టపడ్డారన్నారు. నిర్దేశించిన పనిని తూ.చ తప్పకుండా నిర్వహించారన్నారు. అందరి శ్రమతోనే నేడు జాతీయ స్థాయిలో శ్రీసత్యసాయి శత జయంత్యోత్సవాలకు



2లో

# స్మార్ట్ ఫ్యామిలీ కార్డు



(మొదటి పేజి (తరువాయి))

పౌరులకు చెందిన అన్ని వివరాలూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా చూడాలి. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్‌తో కుటుంబం, వ్యక్తుల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పర్యవేక్షణకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఒక్కటే ఉంటుందని తెలిపారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగిం చాలని చంద్రబాబు సూచించారు. కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం అమలు చేయాలని సీఎం పేర్కొన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ఆదేశించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొందించాలని చెప్పారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి జూన్‌లోగా కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

# దిగివచ్చిన మావోలు

**విజయవాడ, నవంబర్ 24 :**

వరుస ఎనకౌంటర్లు, లొంగుబాట్లు, ఆపరేషన్ కగార్‌ల నేపథ్యంలో మావోయిస్టులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిజానికి 90శాతం దెబ్బతినట్లుగానే భావించాలి. ఈ క్రమంలోఆయుధాలను వీడటంపై మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆ మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది. దేశం, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ ఆయుధాలు త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని మేం సమర్థిస్తున్నాం. కేంద్ర కమిటీ సభ్యులు సతీశ్ దాదా, చంద్రన్న ఇటీవల ఈ నిర్ణయాన్ని సమర్థించారు. ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ సైతం తుపాకులను వదిలేయాలని భావిస్తోంది. అయితే మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు ఫిబ్రవరి 15 వరకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాం. ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూత్రాలకు మా పార్టీ కట్టుబడి ఉన్నందున ఈ నిర్ణయాన్ని సమష్టిగా చేరుకునేందుకు మాకు కొంత సమయం పడుతుంది. మా సహచరులను సంప్రదించి పద్ధతి ప్రకారం వారికి ఈ సందేశాలు తెలియజేసేందుకు సమయం కావాలి. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. త్వరగా కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. భద్రతా బలగాలు తమ కార్యకలాపాలు నిలిపివేయాలి. పీఎల్‌జీఏ వారోత్సవాన్ని నిర్వహించబోం. మా అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తామని హామీ ఇస్తున్నాంఅని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే అప్పటి నుంచి ఆయుధాలను వదిలేస్తామని ప్రకటించింది. ఇప్పటికే బస్వరాజు ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ పునర్‌నిర్మాణం, వ్యూహాత్మక మార్పులు అవసరమని గుర్తించి ఆయుధ విరమణపై ప్రకటన చేస్తామని లేఖలో పేర్కొంది. సీసీఎంలో తీసుకున్న నిర్ణయం మేరకు జోనల్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్టు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రతాదళాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మావోయిస్టు పార్టీ ఈ మేరకు లేఖను విడుదల చేసింది. మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు, డీజీపీలు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంటే కచ్చితంగా ఆయుధాలు వదిలేస్తామని మావోయిస్టు పార్టీ చెప్పింది. దీంతో ఈ లేఖపై మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాయో చూడాల్సి ఉంది.

# బాబా శతజయంతి విజయవంతం

(మొదటి పేజి (తరువాయి))



గుర్తింపు లభించిందన్నారు. భద్రతా ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా సౌకర్యాలు, మౌలిక వసతుల ఏర్పాటు, స్వచ్ఛతా కార్యక్రమాలు, వైద్య సేవలు, అన్ని శాఖలకు చెందిన అధికారులు వారివారి పరిధిలో శ్రమించారని కలెక్టర్ అభినందించారు..

**5 వేల మందితో భద్రతా ఏర్పాట్లు అత్యుత్తమం ఎస్పీ**

ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ మాట్లాడుతూ... "లక్షలాది మంది భక్తులు పాల్గొన్న సందర్భంలో ఎటువంటి అంతరాయం లేకుండా సమగ్ర భద్రతా చర్యలు విజయవంతమయ్యాయి. 5 వేల మంది పోలీసులతో పోలీసు విభాగం పూర్తిస్థాయి కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహించిందని, ఇందులో విధుల నిర్వహణలో పాల్గొన్న ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి, సహకరించిన జిల్లా కలెక్టర్, జేసి, వివిధ శాఖల అధికారులకు ధన్యవాదాలు, అభినందనలు" తెలిపారు.

**జాయింట్ కలెక్టరు ఎం మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ....**

జిల్లా యంత్రాంగంలోని అధికారులందరూ ఒక మంచి అవగాహనతో సమన్వయంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను విజయవంతానికి కృషి చేశారని తెలిపారు. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన అధికారులందరినీ ఈ సందర్భంగా అభినందించారు. ఇక్కడ పనిచేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని, ఒక మంచి కార్యక్రమం... జిల్లా స్థాయి అధికారులు అందరూ పాల్గొని ఉల్లాసంగా గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ అనుభవాలను సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, మహేష్, ఆనందకుమార్, డిఎఫ్‌ఓ చక్రపాణి, డిఆర్డిఏ పీడి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ఇంట్లో నుంచే మార్పు మొదలవ్వాలి




(మొదటి పేజి (తరువాయి))

ర్యాంక్ ఇచ్చి సలహాదారుగా నియమించామని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రభుత్వ వాహనం వాడలేదని.. సొంతంగానే తన ఫోన్ బిల్లు చెల్లిస్తున్నారని చెప్పుకొచ్చారు. బడిలో పిల్లలకు ఆట పాటలు చదువుతో పాటు నైతిక విలువలు అందించాలని సూచించారు. ఆటోమిక్ ఎనర్జీని విద్యుత్ తయారీకి వాడితే దేశం అంతా ఘనంగా వెలుగుతుందని.. అదే ఆటోమిక్ ఎనర్జీని బాంబు తయారీకి వాడితే హిరోషిమా నాగసాకిలా తయారవుతుందని అన్నారు. ప్రభుత్వం పుస్తకాలు రూపొందిస్తోందన్నారు. ఇంట్లో నుంచి మార్పు మొదలవ్వాలని.. తల్లిదండ్రులు ఈ బాధ్యత తీసుకోవాలని కోరారు. మహిళలను గౌరవించినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు. వెబ్ సిరీస్‌లోనూ మహిళలను అగౌరవంగా చూపకూడదన్నారు. మగవారు, మహిళలు ఇద్దరు సమానమే అని స్పష్టం చేశారు. పిల్లలను చూస్తే దేవుడిని చూసినట్టు ఉంటుందని.. వాళ్ళని బాగా చూసుకోవాలని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై తమ ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని.. దీన్ని అంతా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. మార్కులు తక్కువగా వచ్చాయని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి సరికాదన్నారు. జీవితంలో అవమానాలు సహజమని.. లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించగలమని చెప్పుకొచ్చారు. టీచర్ల సమస్యలు చాలా వరకు పరిష్కరించామని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు కరికులంలో మార్పులు తెస్తున్నామన్నారు. పుస్తకాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు.. పార్టీ రంగులు లేవన్నారు. ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. తల్లిదండ్రులు పెట్టుకున్న బాధ్యతను పిల్లలు నిలబెట్టుకోవాలని సూచనలు చేశారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా జయంతి కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. అక్కడకు వచ్చిన పిల్లలు ఓ చిన్న కాగితం చెత్తను కూడా వేయకుండా జాగ్రత్తగా అన్నింటిని చెత్తబుట్టలో వేయడం చాలా గొప్పవిషయమని కొనియాడారు. ఈ తరహా క్రమశిక్షణ అందరికీ రావాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో నైతిక విలువలపై ప్రసంగాలు చేయాలని చాగంటి కోటేశ్వరరావును మంత్రి నారా లోకేష్ కోరారు. కాగా.. ఈ సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ సలహాదారు, ప్రవచన ప్రముఖులు చాగంటి కోటేశ్వర రావు ప్రసంగించారు. మంత్రి లోకేష్‌తో పాటు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి సదస్సులో పాల్గొన్నారు.

# ఎన్నడూ లేని విధంగా ధాన్యం సేకరణ

## 51లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

## పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**రాజమండ్రి, నవంబర్ 24 :**

గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఎక్కడిక్కడే ధాన్యం కొనుగోళ్లు చేపట్టి రైతులకు అందగా నిలిచామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అనినారు. 48 గంటల్లో ధాన్యం డబ్బులను రైతుల ఖాతాల్లో జమచేస్తున్నామని అన్నారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లాలో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. చాగల్లు రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన ఆయన..
మండలంలో పలువురు రైతులకు ఆధార్ అప్‌డేట్ కాకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీవినీ ఎరుగని విధంగా రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు., రైతులను ఆదుకునే దిశగా రైస్ మిల్లర్లు కృషి చేయాలన్నారు. రైతులకు కనీసం మద్దతు ధర కల్పించేలా ప్రయత్నించాలి. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తీసుకున్న ఉపయుక్తమైన సంస్కరణలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమల్లో ఉన్నాయో తెలుసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 32 వేల లారీలు, ట్రాక్టర్లతో ధాన్యాన్ని మిల్లులకు చేర్చే ప్రయత్నం చేస్తున్నాం. రైతు ఎక్కడ ఉన్నా తన వాట్సప్ నెంబర్‌తో ఉన్న చోటనే తన కల్లంలోనే ధాన్యాన్ని అమ్ముకునే వినూత్న విధానాన్ని తీసుకొచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుంది. కొవ్వూరు నియోజకవర్గంలో ధాన్యం సేకరణ 80? పూర్తి కావడం అభినందనీయం అని మంత్రి నాదెండ్ల అన్నారు. ఆయన వెంటన పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జేసీ మేఘస్వరూప్, ఆర్డీవో రాణీ సుష్మిత తదితరులున్నారు.

# రూపాయి పతనంపై మండిపడ్డ

(మొదటి పేజి (తరువాయి))

వేదికగా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ పోస్టు చేశారు. రూపాయి ఎంత వేగంగా పతనమవుతుందో చూడండి. కొన్నిసార్లు రూపాయి, ఢిల్లీలో ప్రభుత్వానికి మధ్య పోటీ జరుగుతున్నట్లు అనిపిస్తుంది. అయితే రూపాయి పతనంపై దురుద్దేశపూరిత వ్యాఖ్యలు చేసినా.. అలా అన్న వారి గౌరవం కూడా వేగంగా దిగజారిపోతుంది అని జైరాం రమేశ్ ఈ వీడియోకు జతగా పోస్టు చేశారు. 022 ఫిబ్రవరి 24వ తేదీన రూపాయి విలువ 99 రూపాయలకి పడిపోయింది. గత మూడు సంవత్సరాలుగా అత్యంత కనిష్ట స్థాయిలోనే రూపాయి విలువ పడిపోతుంది.

# జస్టిస్ సూర్యకాంత్



(మొదటి పేజి (తరువాయి))

తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాన్ పూజలు

(మొదటి పేజి (తరువాయి))

మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి పవన్ కల్యాణ్ పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఐఎస్ జగన్నాథపురం గ్రామం నుంచి సుందరగిరి కొండపైకి వెళ్లే రహదారితో పాటు, ఆలయ ప్రదక్షిణ మండప పనులకు పవన్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా చేపట్టిన మ్యాజిక్ డ్రైన్ పనులను డిప్యూటీ సీఎం పరిశీలించారు. ఇక, పవన్ పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అయినా పవన్ కల్యాణ్‌ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజల పెద్ద ఎత్తున ప్రాంతానికి తరలి వచ్చారు. గత ఏడాది డిసెంబర్‌లో ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరో మారు స్వామి వారి దర్శనానికి రావడం, ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపట్టడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ పర్యటనకు జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

# వైభవంగా రథోత్సవం

(మొదటి పేజి (తరువాయి))

శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేసి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. రాత్రి అమ్మవారు అశ్వ వాహనంపై దర్శనం ఇవ్వను న్నారని ఆలయ అర్చకులు తెలిపారు. రథో త్సవంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీర బ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీ కృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరింధ్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసా చార్యులు, అర్చకులు పాల్గొన్నారు.

# పులివెందులకు జగన్

(మొదటి పేజి (తరువాయి))

అక్కడినుంచి జగన్ పులివెందుల చేరుకుని లింగాల మాజీ సర్పంచ్ మహేష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం వేల్పులలో లింగాల రామలింగారెడ్డి నివాసానికి వెళతారు. తర్వాత అక్కడినుంచి పులివెందుల చేరుకుని క్యాంప్ ఆఫీస్‌లో రాత్రి 7 గంటల వరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తారు, రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. 27వ తేదీన ఉదయం 8 గంటలకు పులివెందుల నుంచి బయలుదేరి వెళ్లిపోతారని వైసీపీ వర్గాలు తెలిపాయి. గతేడాది ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత సొంత నియోజకవర్గం పులివెందులపై జగన్ పూర్తిగా ఫోకస్ పెడుతున్నారు. మరోవైపు సీఎం చంద్రబాబుతో పాటు టీడీపీ నేతలు ఈసారి పులివెందులలోనూ గెలిచి తీరుతామని ప్రకటనలు చేస్తున్నారు. ఈ మధ్యే పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ గెలుపును వారు ఉదాహరణగా చూపుతున్నారు. దీంతో జగన్ తరచుగా పులివెందులలో పర్యటనలు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఈసారి టూర్ లోనూ జగన్ ప్రజాదర్బార్ ఏర్పాటు చేశారు.

# తెలుగుదేశం పార్టీలోనే సామాన్యులకు నాయకులుగా గుర్తింపు

**అనకాపల్లి, నవంబర్ 24 :**

తెలుగుదేశం పార్టీ ఉంటేనే నాయకులుగా మనలాంటి వారికి గుర్తింపు ఉంటుందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్నామని ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదని ఆమె టిడిపి శ్రేణులకు కీలక సూచన చేశారు. ఇక వైసీపీపైన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నక్కపల్లి హోం మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న హోం మంత్రి వంగలపూడి అనిత ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. బూత్, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో వివిధ బాధ్యతలు పొందిన నాయకులతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం అనంతరం కేక్ కట్ చేసి, పదవులు స్వీకరించిన నేతలకు మంత్రి అనిత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ టిడిపిలో పదవి అలంకారం కాదని, అది బాధ్యత అని స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమమే టిడిపి లక్ష్యమని అనిత పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని హోం మంత్రి వంగలపూడి అనిత గుర్తు చేశారు. ఎన్నో అవమానాలను తట్టుకొని గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేశామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ అరాచక పాలన నుంచి ప్రజలకు స్వాతంత్రం లభించిందని చెప్పారు. వైసిపి హయాంలో పెట్టుబడిదారుల సమ్మిట్లో వైసిపి శ్రేణులు హడావిడి చేశారని, భోజనాల కోసం కొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడిదారుల సమ్మిట్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులు ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందని అనిత పేర్కొన్నారు.

అనకాపల్లి జిల్లాకు అత్యధిక పెట్టుబడులు వచ్చాయన్నారు. పాయకరావుపేట నియోజక వర్గం వలన జిల్లా తలసరి ఆదాయం పెరుగుతుందని, పాయకరావుపేట అభివృద్ధిని



తను లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపారు. ఇంటికి ఒక ఉద్యోగం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే బొమ్మల పరిశ్రమ ఏర్పాటుకు జీవో జారీ అయింది అని తెలిపిన అనిత, దీనివల్ల మహిళలకు భారీగా ఉపాధి కలుగుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి శ్రేణుల ఐక్యతే పార్టీకి బలమని అనిత పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత టిడిపి కార్యకర్తల పైన ఉందన్నారు. తెలుగుదేశం పార్టీలో యువతకు పెద్దపీట వేస్తున్నామని అనిత చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని హోం మంత్రి అనిత సూచించారు.



తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

## పత్తి క్వింటాలు రూ. 12 వేలతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. వెంకటరాముడుయాదవ్..

**యాడికి. నవంబర్ 24 :**
పత్తి క్వింటాలు రూ. 12 వేలతో కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. వెంకటరాముడుయాదవ్ డిమాండ్ చేశారు. పత్తి రైతుల రాష్టసమితి పిలుపు మేరకు సోమవారం పెద్దవడుగూరు మండలం అప్పెచెర్ల సచివాలయ అధికారికి రైతు సంఘం అధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపు 70 వేల ఎకరాల్లో పత్తి సాగుచేస్తున్నారన్నారు. కానీ ప్రభుత్వం నుండి సరైన ప్రోత్సాహకం లేక ప్రతి సంవత్సరం పత్తి సాగు విస్తీర్ణం తగ్గిపోతోందన్నారు. పత్తి ఎకరాకి 35 వేల నుంచి 40 వేల రూపాయల వరకు పెట్టుబడి పెడితే కేవలం మూడు, నాలుగు కింటాళ్ల దిగుబడి రావడం తో పెట్టిన పెట్టుబడులు రాక, మరోపక్క గులాబీ రంగు ఎ చీడపీడలతో పత్తి రైతులు నష్టపోతున్నారన్నారు. సాగు ఖర్చులు అధికం కావడంతో దిక్కుతోచక రైతులు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు తక్షణమే స్పందించి పత్తి క్వింటాలు 12 వేల రూపాయలతో కొనుగోలు చేయాలని కోరారు. ఖరీఫ్‌లో పండించిన పంటలకు ప్రభుత్వంప్రకటించిన మద్దతు ధరకు కనీసం 30 శాతం బోనస్ తో ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని, పంట మద్దతు ధర కోసం స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలుచేయాలన్నారు. వ్యవసాయసాగు ఖర్చులు అధికమై రైతులు కౌలురైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. రైతులు తీసుకున్న అన్ని రుణాలు ఓకేసారి మాఫీచేయాలని, కొత్త రుణాలు ఇచ్చి రైతులను అదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గం అధ్యక్షులు ఆదినారాయణ, నాయకులు రంగనాయకులు, అల్లాబకాష్ , రామాంజినేయులు, నాగేంద్ర, కిరణ్ కూమార్ , నారాయణస్వామి, శరత్ బాబు, లాల్ బాషా, గంగన్న, ఆదిరంగారెడ్డి, సి.నాగేంద్ర, వెంకటన్న, బాలగంగన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీ కోసంను సద్వినియోగం చేసుకోండి

### సహాయ వ్యవసాయ సంచాలకులు రవి..

**తాడిపత్రి నవంబర్ 24:**
మండలంలో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సోమవారం తాడిపత్రి సహాయ వ్యవసాయ సంచాలకులు రవి తెలిపారు. రైతు సేవా కేంద్రములో ఈనెల 24 నుండి 29 వరకు నిర్వహిస్తామని, డిసెంబర్ 3 నుండి సంబంధిత రైతు సేవా కేంద్రాల వారీగా గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, పరిష్కార మార్గాలను సూచించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం క్రింద తాడిపత్రి సహాయ వ్యవసాయ సంచాలకులు రవి మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో పరిశీలించారు. పంటల పెరుగుదల, వ్యాధులు, పురుగుల సమస్యలు రైతులకు అందుతున్న వ్యవసాయ సేవలు పరిశీలిస్తూ రైతులతో నేరుగా మాట్లాడారు. పంటల స్థితి, ఎరువుల సరఫరా, కనిష్ట మద్దతు ధర, రైతు భీమా వంటి అంశాలపై వివరాలు సేకరించి, అవసరమైన సాంకేతిక సూచనలు అందజేశారు. రైతుల నుంచి వచ్చిన సూచనలు, సమస్యలను సంబంధిత శాఖలకు చేరవేసి, తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పిస్తూ, సకాలంలో పంట సంరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతుల వద్దకే ప్రభుత్వం చేరి ఫలితాలను అందించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు, గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు,రైతులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలు ఇస్తున్న అధికారులు

## స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

**బెళుగుప్ప, నవంబర్ 24:**
బెళుగుప్ప ఎస్సీ కాలనీ వద్ద స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించారు. సోమవారం ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వము నిరుద్యోగ యువతీ యువకుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తుందన్నారు. బెళుగుప్ప లో ని స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా కేంద్రంలో కుట్టు మిషన్లను ఏర్పాటు చేశారు. ఏ శిక్షణా కేంద్రాన్ని యువతీ యువకులు ఉద్యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..



బెళుగుప్ప లో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున తదితరులు

## రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలు అబిదాబీకి సన్మానం

**తాడిపత్రి, నవంబర్ 24:**
స్థానిక 11వ వార్డు మునిసిపల్ ఉర్దూ హైస్కూల్ నందు స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సిద్ధి అబిదాబీని సోమవారం ప్రధానోపాధ్యాయుడు రఘురామి రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రఘురామి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అబీదాబీ ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకోవడం తాడిపత్రికే గర్వకారణమన్నారు. భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా ఈనెల 11న గుంటూరు తమ్ములపల్లి కళాక్షేత్రంలో స్టేట్ ఉర్దూ అకాడమీ, మైనారిటీస్ వెల్ఫేర్ డిపార్టుమెంట్, మైనారిటిస్ వెల్ఫేర్ డే, నేషనల్ ఎడ్యుకేషన్ డే సెలబ్రేషన్స్ లో భాగంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయురాలు అవార్డును సిద్ధి అబిదాబీకి అందజేశారని తెలిపారు. తమ హైస్కూల్ తరపున అబీదాబీకి శాలువా కప్పి, పులహారం వేసి, మెమెంటో అందజేసి చిరు సత్కారం చేశామని తెలిపారు. తనను సత్కరించినందుకు అబిదాబీ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు వన్నూరప్ప, సత్యనారాయణమ్మ, షాహిదా సుల్తానా, ఉజ్మా కౌసర్, జయశ్రీ, అంజనాదేవి,షాహిస్తా పాల్గొన్నారు.



అబిదాబీని సత్కరిస్తున్న ఉపాధ్యాయ బృందం

# అరటికి ధరా ఘాతం!

### రైతు గండె దడ..
### పెట్టుబడి కూడా రాని పరిస్థితి
### తాడిపత్రి ప్రాంతంలో తగ్గిన
### రూ.80 కోట్ల రాబడి..
### అరటి రైతు ఆక్రందన..
### అరణ్య రోదన...
### అరటి దిగుబడులను
### బీడుభూముల్లో పారేస్తున్న రైతులు..

**యాడికి, నవంబర్ 24 :**
అరటి రైతుకు ధరా ఘాతం తగిలింది. ధర అమాంతం తగ్గిపోవడంతో చేసేది లేక పంటను అలాగే వదిలేస్తున్నారు. జిల్లాలో అరటి దిగుబడులకు కొద్ది రోజులుగా తగ్గుతున్న ధరలు అన్నదాతలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. కష్టానికి తగు ఫలితం దక్కని కర్షకులు కంటి మీద కునుకులేక తల్లాడిపోతున్నారు. కలసిరాని కాలం..జూదంలా మారిన వ్యవసాయం.. రెక్కల కష్టానికి ఫలితం అప్పులు అవస్థలు. అలాంటి పరిస్థితుల్లోనూ తమకు తెలిసినది వ్యవసాయమే కావడంతో కర్షకులు వేరే దారిలేక కష్ట నష్టాలను భరిస్తూ సాగునే దమ్ముకొని



అరటి గెలలను బీడు భూముల్లో వదిలిన దృశ్యం

ముందుకు సాగుతున్నారు. ప్రస్తుత జిల్లా వ్యాప్తంగా అరటి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. గిట్టుబాటు ధర లేక కంటికి రెప్పల కాపాడుకున్న అరటి పంటను కళ్ల ఎదురే కూల్చేసు కుంటున్నారు. జిల్లాలో దాదాపు 35 వేల ఎకరాలు తాడిపత్రి ప్రాంతంలో కూడా దాదాపు 2.600 ఎకరాలలో సాగుచేసిన అరటి రైతులు ఆవేదన అరణ్య రోదనగా మారింది.
జిల్లాలో అరటి పంట సాగు విస్తీర్ణం సుమారు 35 వేల ఎకరాలు. తాడిపత్రి ప్రాంతంలో సాగు విస్తీర్ణం 2,600 ఎకరాలు. ఎకరాకు పెట్టుబడి రూ. 1.5 లక్షలు దిగబడి 20 టన్నులు టన్ను ధర రూ 8 వేలు ప్రతిఫలం సొంత భూమి ఉన్న రైతులకు అరకురా గిట్టుబాటు. కౌలు రైతులకు రూ 25 నుండి 30 వేల రూపాయల నష్టం. మార్కెట్‌లో డజన్ (1.5 కిలోలు) అరటి పండు రూ.45 కంటే కిలో రూ .30 లెక్కన టన్నుకు రూ. 30 వేలు కాగా రైతుకు దక్కుతోంది రూ. 3 వేలు నుంచి రూ.8 వేలు మాత్రమే. అంటే అన్నదాత నుంచి అమ్మకదారుల వద్దకు చేరేలోగా టన్నుకు దాదాపు రూ. 20 నుండి 27 వేల రూపాయలు దళారులు మింగేస్తున్నారన్నమాట. మొక్కల్లో మోసం, పెనుభారంగా మారిన పెట్టుబడులు, పీడించే చీడ పీడలు, ఆపై ప్రకృతి చిన్న చూపు .. ఇలా అన్నింటిని జయించి రాత్రి పగలు కంటికి రెప్పలా కాపాడి అన్నదాతలు పండించిన పంటలకు ప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగా ఆశించిన ధర లభించడం లేదు.

**జిల్లాలో 800 కోట్ల ధర ఘాతం ..**
అనంతపురం జిల్లా వ్యాప్తంగా 35 వేల ఎకరాల్లో అరటి సాగు వేయగా రూ. 525 కోట్లు పెట్టుబడికి ఖర్చయ్యింది. ఎకరాకు సగటున 20 టన్నులు దిగుబడి వంతున 7 లక్షల టన్నులు రాగా.. టన్ను రూ.8 వేల ధర పలుకుతుంటే వచ్చే రాబడి రూ. 560 కోట్లు అంటే పెట్టుబడి పోగా అన్నదాతలకు 35 వేల ఎకరాకు మిగులుతుంది. కేవలం రూ. 35 కోట్లు. దీనిలో 50 శాతం పైగా



పొలాల్లోనే వదిలేస్తున్న అరటి

కౌలు రైతులే. కౌలు రైతులు సగం పోతే సగటున మిగిలేది ఎకరాకు రూ 5 వేలు రెండో పంట అయితే ఆ రాబడి కూడా గగనమే. గత ఏడాది ఇదే సమయంలో పలికిల ధర రూ. 20 వేలు కాగా ఆ లెక్క ప్రకారం రైతులకు రాబడిన రూ. 1,400 కోట్లు రావాల్సి ఉంది. కానీ నేటి ధరలతో పోల్చితే వస్తోంది కేవలం రూ. 560 కోట్లు. అంతా నవ్యంగా ఉంటే జిల్లా వ్యాప్తంగా అన్నదాతలకు 840 కోట్లు మిగిలేది. అంటే సంవత్సరానికి పోల్చుకుంటే సుమారు 840 కోట్లు నష్టపోతున్నారు.తాడిపత్రి ప్రాంత రైతులైతే 2,600 ఎకరాలకు దాదాపు రూ. 80 కోట్లు అంటే మొత్తం జిల్లా వ్యాప్తంగా పోల్చుకుంటే 10 శాతం ఇక్కడ రైతు నష్టపోతున్నారన్నమాట.

**అధిక దిగుబడే అన్నదాతను ముంచుతోందా..**
దేశవ్యాప్తంగానే గాక రాష్ట్ర వ్యాప్తంగా కూడా సాగు విస్తీర్ణం పెరిగి ఎక్కడికక్కడ అరటి దిగుబడులు ఎక్కువగా ఉండటం కూడా అరటి ధర పడిపోవడానికి కారుణమని కొందరు కర్షకులు అభిప్రాయపడుతున్నారు. సర ఫరా విపరీతంగా పెరిగిపోవడంతో సహజంగా డిమాండ్ తగ్గిందని వారు చెబుతున్నారు. గత ధరను పోల్చుకొని ప్రత్ని ఒక్క రైతు అరటి సాగు వైపు మొగ్గు చూపడంతో సాగు విస్తీరల ఊహించని స్థాయికి చేరుకుంది. మూడు కోతలకు సరిపదా అరటి. సాగు చేసే రైతులు రెండో పంటను టన్ను ధర 3 వేల వంతున దళారులను ప్రాధేయపడి అమ్ముకోవాల్సి వస్తుంది. మరి కొంతమంది రైతులు అయితే పంట చెట్టుమీదనే. పక్వానికి వస్తుండటంతో విధి లేని పరిస్థితిలో పడగొడుతున్నారు. ఒక తాడిపత్రి ప్రాంతంలోనే దాదాపు 20 ఐచర్ వాహనాల్లో పక్వానికి వస్తున్న పంట దిగబడినీ పారబోస్తున్నారు. కొందరు రైతులు కౌలుకు తీసుకొని మరి 50 నుంచి 70 ఎకరాల్లో అరటి పంట సాగు చేసుకుని నేటి ధరలను తలడుకొని ఆందోళనకు గురి అవుతున్నారు.

### ప్రభుత్వమే గిట్టుబాటు ధర ఆదుకోవాలి

**- జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకటరాముడు యాదవ్**
ఏటా అరటి దిగుబడితో పాటు మంచి గిట్టుబాటు ధర వస్తుండడంతో తాడిపత్రి. యాడికి, పెద్దపప్పూరు. మండలాలతో పాటు జిల్లా వ్యాప్తంగా అధిక విస్తీర్ణంలో అరటిని సాగు చేశారు. ఎకరా 35 వేల రూపాయలు వంతున కౌలుకు తీసుకొని అరటి సాగుచేశారు. నేడున్న ధరల నేపథ్యంలో పెట్టుబడి రావడం కూడా గగనంగా మారింది. ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి అరటి రైతులను ఆదుకోవాలి.

## సామాజికసేవ పెంపొందించటమే ఎన్ఎస్ఎస్ ముఖ్యఉద్దేశ్యం

### నీలూరులో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం..
### ఎన్ఎస్ఎస్ పిఓ అక్కులన్న ..

**పామిడి, నవంబర్ 24:**
విద్యార్థుల్లో సామాజికసేవ, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించటం, విద్యాభ్యాస సమయంలో సమాజానికి సేవ చేసేవిధంగా ఉత్తేజాన్ని నింపటమే ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశ్యం అని పిఓ అక్కులన్న పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నీలూరు గ్రామంలో ఏర్పాటైన పామిడి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక శిబిరాన్ని ప్రిన్సిపాల్ కృష్ణకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పిఓ అక్కులన్న మాట్లాడుతూ గ్రామంలో ఈనెల 30వ తేదీ వరకూ జరుగనున్న ప్రత్యేక శిబిరంలో మొక్కలు నాటడం, వీధులను శుభ్రం చేయటం, మట్టితో గుంతలను పూడ్చటం, సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పిస్తూనే మూఢ నమ్మకాలు, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన



ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో మాట్లాడుతూ పిఓ అక్కులన్న.

పెంపొందించట, అక్షరాస్యతను పెంచటం, బాల్యవివాహాల కారణంగా జరిగే అనర్థాలను తెలియజేయటం వంటి కార్యక్రమాలు చేపడతారన్నారు.
ప్రిన్సిపాల్ కృష్ణకుమార్ మాట్లాడుతూ యువతకు సమాజ సేవాభావాన్ని అందించటమే ఎన్ఎస్ఎస్ ఏకైక లక్ష్యం అన్నారు. చరిత్ర అధ్యాపకులు బి.వి.నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్యాల పరిరక్షణ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. విద్యార్థులు జాతీయ సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సుచిస్తూ 'నేను కాదు నీవు' ఎన్ఎస్ఎస్ నినాదాన్ని సమాజానికి చాటిచెప్పాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ముళ్ళకంపలు, పిచ్చిమొక్కలు, రాళ్ళను తొలగించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల అవరణలో పరిశుభ్రత పనులు చేపడుతున్న వలంటీర్లు,

## గొర్రెల సంతను మరోచోటుకు మార్చాలి

### ఎమ్మార్పీఎస్ వినతి పత్రం

**యాడికి, నవంబర్ 24 :**
యాడికి మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరుగు గొర్రెల సంతను కోన రోడ్డులో నిర్వహించడం వలన కత్తిమాన్ పల్లి. కోన ఉప్పలపాడు, ఓబులాపురం రామన్న గుడిసెలు. రెడ్డి గుడిసెలతోపాటు నంద్యాల జిల్లా వెళ్లే ప్రజలకు, విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. మందకృష్ణ ఆదేశాల మేరకు. జిల్లా ఇంచార్జి చిన్న సుబ్బారావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సోమవారం జరిగే గొర్రెల సంత దారిగుండా వెళ్లే గ్రామస్తులు, విద్యార్థులు, టీచర్లు, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గొర్రెల సంత ఆదాయాన్ని పంచాయతీ కార్యాలయానికి చేరేలా చూడాలన్నారు. ప్రతి వారం సంత ఆదాయం ప్రైవేట్ వ్యక్తులు జేబిలోకి వెళ్తోందని, దీనివల్ల పంచాయితీకి ఆదాయం లేక కార్మికులు, సిబ్బందికి సరిగ్గా వేతనాలు ఇవ్వలేకపోతున్నారన్నారు. ఈ మేరకు తహసీల్దార్ ప్రతాప్ రెడ్డికి ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాతకుట్ల బాలు, మండల ఉపాధ్యక్షుడు చిరంజీవి, అర్జున్. కర్ణ. చందు, సతీష్, పాల్గొన్నారు.



తహసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## కనేకల్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ దందా!

### ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి..
### కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం
### పిడిఎస్‌యు జిల్లా
### ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ ..

**కనేకల్ నవంబర్ 24:**
ప్రభుత్వం ఇస్తున్న జీతం సరిపోక అడ్డగారిలో డబ్బులు సంపాదిస్తున్న కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దందాకు పాల్పడుతున్నాడని, ఆయనపై చర్యలు తీసుకోవాలని సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో డిఆర్ఓ మాలోలకు పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పన ముసుగులో ఆక్రమ వసూళ్లకు ప్రిన్సిపాల్ తెరలేపారన్నారు. ఇంటర్ పాసయిన విద్యార్థులు టిసి కోసం వచ్చినప్పుడు కాలేజిలో కుర్చీలు లేవని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి 5 వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కాలేజీ యూనిఫామ్ బయట తక్కువ రేటుకు తీసుకొని కళాశాలలో యూనిఫామ్ అమ్మడం మొదలుపెట్టారన్నారు. ఒక విద్యార్థికి యూనిఫామ్ రూ. 1200 వసూలు చేస్తున్నారరన్నారు. దాదాపు 500 మంది విద్యార్థులు కళాశాలలో చదువుతున్నారని, ఒక్కొక్కరి దగ్గర 1200 చొప్పున 500 మందికి ఆరు లక్షల రూపాయలు అవుతుందన్నారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. అదేవిధంగా పరీక్ష తప్పిన విద్యార్థినీలు,విద్యార్థులు ఎగ్జామ్ ఫీజు కట్టడానికి వస్తే సబ్జెక్టులు పాస్ చేయిస్తానని చెప్పి 6000 రూపాయలపైగా డబ్బులు తీసుకున్నట్లున్నారన్నారు. కళాశాల గేట్ కోసం అని పూర్వ విద్యార్థుల నుంచి రూ.10,000కు పైగా వసూలు చేశారన్నారు. విద్యార్థులను కాలేజీలో చేర్పించడానికి వచ్చే తల్లిదండ్రుల నుండి కళాశాల గేట్ ఏర్పాటుకు హెల్పింగ్ హాండ్స్ ఇవ్వాలని మాయమాటలు చెప్పి వారితో డబ్బులు తీసుకుంటున్నారన్నారు. కొంతమంది తల్లిదండ్రులు కుర్చీల కోసం మూడు, ఐదువేల రూపాయలు ఇస్తే ఈయన సొంతంగా వాడుకున్నారని ఆరోపించారు. మరుగుదొడ్లు , ప్రహరీ , బల్లలు కుర్చీలు లేవని మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారన్నారు. కళాశాల బాగోగుల బాధ్యతలు విస్మరించి బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. ఇంటర్మీడియట్ పాసయిన విద్యార్థుల నుంచి టిసి, మార్క్స్ కార్డ్ ఇప్పించుకోవాలంటే ఒక్కో విద్యార్థి నుంచి రూ. 300 నుండి రూ.400 దాకా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రిన్సిపాల్ ఆర్టీసీ బస్టాండ్‌కి వస్తే విద్యార్థి ఎవరైనా బండి తీసుకుని వెళ్లి ఎక్కించుకుని కాలేజీకి తీసుకురావాల్సిందేనన్నారు. జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ కింద లెక్చరర్‌గా వచ్చిన రేష్మ కొద్ది రోజులు డ్యూటీ చేసి మధ్యలో జాబ్ వదిలేసిందని, రేష్మ సర్టిఫికెట్లు పెట్టి శోభ అనే అమ్మాయిని గెస్ట్ ఫ్యాకల్టీ కింద చేర్చుకున్నారన్నారు. ఎవరైనా డోనర్స్ ఉంటే నేరుగా వారి దగ్గరకు ఇద్దరు ముగ్గురు లెక్చరర్లను పిలుచుకుని వెళ్లి కాలేజీలో స్టేజ్, ప్లాట్ఫారం చేయించాలని సిమెంట్ ఇవ్వండి లేదా డబ్బులు సహాయం చేయండి అని వసూలు చేస్తున్నారన్నారు. డోనర్స్ 30 వేల రూపాయలు ఇవ్వగా అందులో పదివేలు మాత్రమే ఖర్చు చేసి మిగతా డబ్బు జోబులో వేసుకున్నారని ఆరోపించారు. కొంతమంది ముఖ్య నాయకులు వద్ద కూడా డబ్బులు ఇప్పించుకుని సొంతంగా వాడుకున్నారన్నారు.
ఈయన గతంలో బొమ్మనహల్ మండలంలో ప్రిన్సిపల్ పని చేసినప్పుడు అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. బొమ్మనహాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు నేడు పనులకు రూ. 70,000 బిల్లు పెట్టుకుని వచ్చిన డబ్బుతో మేస్త్రీకి రూ.30, 000 ఇచ్చి మిగతా పైకం సొంతానికి వాడుకున్నారన్నారు. కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అవినీతిపై పారదర్శకంగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశానేజ ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ ఆనంద్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.




కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ మలోలకు వినతి పత్రం అందిస్తున్న పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల ప్రసాద్

## శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో మహా రుద్రహోమం

**తాడిపత్రి, నవంబర్ 24:**
పెన్నానది పరివాహక ప్రాంతంలో వెలిసిన చారిత్రాత్మక దేవాలయం శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో సోమవారం మహా రుద్ర హోమం చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో వేదపండితులు రుద్రహోమం నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చి రుద్రహోమంలో పాల్గొన్నారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని విశేష పుష్పాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు గావించారు.





ప్రత్యేక అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి రుద్ర హోమం నిర్వహిస్తున్న దృశ్యం

## మడకశిర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా హనుమంతరాయ

**అమరాపురం, నవంబర్ 24:**



మండల పరిధిలోని తముడేపల్లి పంచాయతీకి చెందిన హనుమంతరాయ మడకశిర నియోజకవర్గం తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎంపి పార్థసారథి , అమరాపురం మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్ .గణేష్, మాజీ ఎంపీటీసీ చంద్రప్ప హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



ఇంటింటా రైతన్న మీకోసం కరపత్రాలు అందిస్తున్న వ్యవసాయ శాఖ సిబ్బంది

## 'రైతన్న మీకోసం' కార్యక్రమం ప్రారంభం

**ముదిగుబ్బ, నవంబర్ 24:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్న మీకోసం' కార్యక్రమం ముదిగుబ్బ మండల వ్యాప్తంగా ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. మండలంలోని 21 సచివాలయాల పరిధిలో వ్యవసాయ శాఖ సిబ్బంది సోమవారం నుంచి రైతుల సమస్యలు, అనుభవాలు, పంటల పరిస్థితులపై అవగాహన కోసం గ్రామాల్లోకి వెళ్లి కార్యక్రమాలను ప్రారంభించారు. జొన్నలకొత్తపల్లి సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు ఆదినారాయణ, మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, జొన్నలకొత్తపల్లి విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి పాల్గొని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పంటల వృద్ధి దశలు, పురుగుమందుల వినియోగం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడికి అనుసరించాల్సిన పద్ధతులపై విలువైన సూచనలు ఇచ్చారు. అదేవిధంగా ఎంపీఈఓ తేజస్విని, కూటమి నాయకులు నాగిరెడ్డి, జానీ, భాస్కర హాజరై రైతులతో మాట్లాడారు. రైతులు తమ సమస్యలను వివరించగా, అధికారులు వెంటనే స్పందించి తగిన సూచనలు తెలియపరిచారు. మండలంలోని మల్లేపల్లి, దొరిగల్లు, మంగళమడక, ఉప్పలపాడు, మర్తాడు, కోడవండ్లపల్లి తదితర గ్రామాల్లో వ్యవసాయ శాఖ సహాయకులు ఇంటింటికి వెళ్లి, పొలాల్లో ప్రత్యక్ష పరిశీలనలు నిర్వహించి 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి రైతు ఇంటికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా, పంటల ఉత్పాదకత పెరిగేలా ఈ కార్యక్రమం కీలకంగా మారుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## కష్టపడి పనిచేసినందుకే పార్టీ పదవి దక్కింది

*నియోజకవర్గ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఇదయతుల్లా...*

**అమరాపురం,,నవంబర్2 4:**



తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కష్టపడినందుకే తనను గుర్తించి మడకశిర నియోజకవర్గం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా అధిష్టానం నియమించిందని మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు అమరాపురం గ్రామానికి చెందిన ఇదయతుల్లా(హిద్దు) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పదవి రావడానికి కృషి చేసినట్లు తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి పార్టీ అభివృద్ధికి పాటుపడతానని ఇదాయతుల్ల తెలిపారు. మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, తాలూకా బి సి సెల్ అధ్యక్షులు వివిఎస్.మారుతి ప్రసాద్ , సింగల్ విండో డైరెక్టర్ దాదు, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప తదితర స్థానిక నాయకులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు

## కెప్టెన్ దీపికకు అభినందనలు

*సమన్వయ కర్త రంగస్వామి*

**రోళ్ల, నవంబర్ 24 :**



మహిళ లప్రపంచ కప్ టి-20 పోటీల్లో ఫైనల్స్ లో అంధ మహిళల క్రికెట్ టిమ్ రథసారథి మడకశిర నియోజకవర్గం ముద్దు బిడ్డ కెప్టెన్ దీపిక ఘనవిజయం సాధించడం పట్ల మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచం అసాధ్యం అనుకున్న విజయాన్ని సుసాధ్యం చేయడంలో అంధ మహిళల క్రికెట్ టిమ్ రథసారథి మడకశిర నియోజకవర్గం ముద్దు బిడ్డ కెప్టెన్ దీపిక కి మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి రంగస్వామి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు అభివృద్ధి దిశగా ముందడుగు

### 'రైతన్న మీకోసం' కార్యక్రమంతో రైతుల్లో నూతన ఆశలు

### టిడిపి నాయకుడు తుమ్మల మనోహర్ ..

**ముదిగుబ్బ, నవంబర్ 24:**

రైతుల సమస్యలను దగ్గరగా తెలుసుకొని, వారికి సాంకేతిక మార్గదర్శకాలు, ఆధునిక పద్ధతులు చేరవేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సంకల్పం ముదిగుబ్బ మండలంలో ఫలితాలివ్వడం ప్రారంభించిందని టిడిపి నాయకుడు తుమ్మల మనోహర్ పేర్కొన్నారు. 25 పంచాయతీల పరిధిలో సాగుతున్న 'రైతన్న మీకోసం' కార్యక్రమాలు రైతులకి కేవలం అవగాహన మాత్రమే కాకుండా, సూక్ష్మ వ్యవసాయంపై స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తున్నాయన్నారు. ముదిగుబ్బ పాతవూరులో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవీంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ పాల్గొని రైతులకు తాజా వ్యవసాయ విధానాలు, పెట్టుబడి తగ్గించే మార్గాలు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 'రైతు పంచసూత్రాలు' గ్రామాలన్నింటికీ చేరేలా ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టినట్లు వారు వెల్లడించారు.

***సచివాలయ స్థాయిలోనే పరిష్కార మార్గాలపై చర్చలు ..***

ముదిగుబ్బ-4 సచివాలయంలో జరిగిన ప్రత్యేక చర్చా సమావేశంలో రైతులకు పంటల మార్పిడి ప్రణాళిక, నష్టపోకుండా పంటల్లో యాజమాన్యం, వాతావరణానుకూల పంటల ఎంపిక పై నిపుణులు మార్గనిర్దేశం చేశారు. స్థానిక వ్యవసాయ సిబ్బంది రైతుల ప్రశ్నలకు ప్రత్యక్షంగా సమాధానాలు ఇవ్వడం కార్యక్రమానికి ప్రాధాన్యతను తెచ్చింది.

***ఇంటింటా రైతన్న మీకోసం ప్రజల్లోకి చేరుతున్న సాంకేతికత***

ఎనుములవారిపల్లిలో ఇంటింటా రైతన్న మీకోసం భాగంగా పశువైద్య, వ్యవసాయ సిబ్బంది నేరుగా రైతుల ఇళ్లకు వెళ్లి పంటల రక్షణ పద్ధతులు, పశు సంరక్షణ మార్గదర్శకాలు వివరించారు. ముఖ్యంగా ఏపీఐఎంఎస్ రైతు యాప్‌ను రైతులు ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించి, దీని ద్వారా తాజా పథకాలు, అనుబంధ ప్రయోజనాలు, మార్కెట్ సూచనలు తెలుసుకోవచ్చని వివరించారు.

***రైతుల భాగస్వామ్యంతోనే కార్యక్రమం విజయవంతం ..***

ప్రతి గ్రామంలో రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులు, స్థానిక సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం సాగుతుండటం విశేషం. గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులు కూడా రైతుల ఇళ్లకు వెళ్లి కార్యక్రమానికి సహకరించడం రైతుల్లో నమ్మకం పెంచుతోంది. ఈ కార్యక్రమంలో తుమ్మల సూర్యనారాయణ, అన్నమనేని ఆనంద్, డిష్ రామంజి, మల్లెల నారాయణస్వామి, కొలసాని చంద్ర, గోర్తి నంద, దొందేటి రఘునాథ నాయుడు, బండి మల్లికార్జున, మదాసు గంగాధర, గంగన్న, లింగుట్ల నారాయణస్వామి, మలకవేమల వెంకటరమణ, గంగులప్ప రషీద్, ముల్లగూర అమర్, అన్నంనేని సునీల్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న తుమ్మల మనోహర్,



మలకవేమలలో రైతన్న మీకోసం కార్యక్రమం కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం. రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి రవీంద్ర

# ఘనంగా రైతన్న మీ కోసం కార్యక్రమం

### ఇంటింటా కరపత్రాలు పంపిణీ..

**అగళి, నవంబర్ 24 :**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 24 నుంచి 29 వరకు 'రైతన్నా మీ కోసం' కార్యక్రమాన్ని అగలి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో సోమవారం ప్రారంభించారు. ఇందులో భాగంగా మండలంలోని మదూడి రైతు సేవా కేంద్రం లో ప్రజాప్రతినిధుల ద్వారా ప్రారంబించి కరపత్రాలు పంపిణీ చేశారు.అన్ని రైతు సేవా కేంద్రాలలో నిర్దేశించిన కమిటీ సభ్యుల ద్వారా ఇంటింటా తిరిగి ముఖ్యమంత్రి ఇచ్చిన లేఖను ఇస్తూ అదే విధంగా ఆ లేఖలో ఉన్న నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు సాగు,వ్యవసాయంలో సాంకేతికత ఆహార శుద్ధి,ప్రభుత్వ మద్దతు- రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాతా సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి రూ.14 వేల చొప్పున అర్హత ఉన్న రైతు కుటుంబాలకు జమా చేసారని తెలియజేసి ప్రభుత్వం నుంచి రైతులు లబ్ధి పొందుతున్న వివిధ రకాల పథకాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు గురించి తెలియజేసారు. వాతావరణ పరిస్థితులు, మారుతున్న కాలానికి అనుగుణంగా డిమాండ్ ఆధారిత పంటల ను నూతన సాంకేతిక యాజమాన్య పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం పద్ధతులు వాడుతూ రసాయనాల వాడకాన్ని తగ్గించి తక్కువ పెట్టుబడితో, నాణ్యమైన పంట తో అధిక ఆదాయం పొందే విధంగా వివిధ రకాల పంటలు సాగు చేయాలని ముఖ్యంగా చిరుధాన్యాలు, మల్బరీ, ఉద్యానవన పంటలు, ఇతర పంటల తో పాటు పాడి పరిశ్రమ కూడా చేపట్టాలని వాటిని లాభదాయకంగా మార్చుకోవాలని సూచించారు. రైతుల దగ్గర ఉన్న యాంత్రికరణ పరికరాలు,కిసాన్ డ్రోన్, డ్రిప్, స్ప్రింకలర్స్ గురించి, రైతులకు తెలియజేస్తూ ఇంటింటి సర్వేలో పాల్గొన్న రైతులు వివరాలు కూడా రైతన్న మీకోసం యాప్లో అప్లోడ్ చేసారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్,మండల కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి,నియోజకవర్గ కల్చరల్ సెల్ అధ్యక్షులు రాజన్న, చెరువు సంఘం అధ్యక్షులు శ్రీధర్,రైతులు, అధికారులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

# మహిళల అంధుల ప్రపంచ టి-20 వరల్డ్ కప్ విజేత టీం ఇండియా

### కెప్టెన్ దీపికకు అభినందనలు ..

### ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ..

### టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల ..

**అమరాపురం, నవంబర్ 24:**

కొలంబో జరిగిన మొదటి మహిళల అంధుల ప్రపంచ టి20 వరల్డ్ కప్‌లో టీమిండియా నేపాల్‌ను ఓడించి విజేతగా నిలిచింది. ఇందులో శ్రీ సత్య సాయి జిల్లా అమరాపురం మండలం హేమావతి గ్రామపంచాయతీ తంబాలహట్టి గ్రామానికి చెందిన చిక్క రంగప్ప , చిత్తమ్మ దంపతుల కూతురు దీపిక టి. సి. టీం ఇండియా కెప్టెన్ చక్కని ప్రతిభ కనబరిచి జట్టును గెలిపించారు. మహిళల అంధుల ప్రపంచ టి20 వరల్డ్ కప్‌లో గెలవడంలో ముఖ్యపాత్ర వపోషించిన దీపిక, జట్టు సభ్యులకు ప్రజల తరపున ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శుభాకాంక్షలు తెలిపారు.



వరల్డ్ కప్ అందుకున్న టీమిండియా కెప్టెన్ దీపిక




మొదటి ఉమెన్ బ్లైండ్ టి20 వరల్డ్ కప్‌లో టీమిండియా జట్టు

## కష్టపడి పనిచేసినందుకే పార్టీ పదవి

*తాలూకా మైనార్టీ సెల్ అఫీషియల్ స్పోక్స్ పర్సన్స్ దాదా పీర్..*

**అమరాపురం, నవంబర్ 24:**



తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కష్టపడినందుకే తనను గుర్తించి మడకశిర నియోజకవర్గం మైనార్టీ సెల్ అఫీషియల్ స్పోక్స్ పర్సన్స్‌గా అధిష్టానం నియమించిందని మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు అమరాపురం గ్రామానికి చెందిన దాదా పీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పదవి రావడానికి కృషి చేసినట్లు తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి పార్టీ అభివృద్ధికి పాటుపడతానని దాదా పీర్ తెలిపారు. మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, తాలూకా బి సి సెల్ అధ్యక్షులు వివిఎస్.మారుతి ప్రసాద్ , సింగల్ విండో డైరెక్టర్ దాదు, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, మండల యూత్ నాయకులు నాగోనపల్లి మంజునాథ్ తదితర స్థానిక నాయకులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



మంత్రి నిమ్మలను కలిసి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

## మడకశిర బైపాస్ కెనాల్ పనులు వేగవంతం చేయండి

### హంద్రీనీవా కాలువ మరమ్మతులకు నిధులు విడుదల చేయండి..

### మంత్రి నిమ్మలకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు వినతి..

**రోళ్ల, నవంబర్ 24 :**

మడకశిర బైపాస్ కెనాల్ పనుల చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటివనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు కోరారు. ఈ మేరకు మంత్రి నిమ్మలను ఏపీ సచివాలయంలోని తమ ఛాంబర్ లో ఎమ్మెల్యే కలిసి వినతిపత్రం సమర్పించారు. మడకశిర నియోజకవర్గంలో నీటి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన బైపాస్ కెనాల్ విషయంలో సత్వర నిర్ణయం తీసుకోవాలని, అవసరమైన చర్యలు తీసుకుని పనులు మొదలుపెట్టాలని మంత్రిని కోరారు. బైపాస్ కెనాల్ కు సంబంధించిన పూర్తి వివరాలను మంత్రికి అందజేశారు. అదేవిధంగా హంద్రీనీవా కాలువల మరమ్మతులకు సంబంధించిన పనుల పురోగతి వివరాలను మంత్రికి అందించారు. ఈ పనులకు సంబంధించిన బిల్లులు, నిధులు విడుదల పెండింగ్ వివరాలను మంత్రికి వివరించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గాలికొదిలేసిన హంద్రీనీవా మరమ్మతులు పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రికి తెలిపారు. నిధులను విడుదల చేయించాలని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. మడకశిర బైపాస్ కెనాల్ విషయాన్ని వేగవంతం చేస్తామని, హంద్రీనీవా కాలువ మరమ్మతుల నిధులు విడుదల చేసేందుకు చర్యలు చేపడతామని మంత్రి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.



కోటి సంతకాల సేకరిస్తున్న వైకాపా నాయకులు

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలి

### మల్లినమడుగులో కోటి సంతకాల సేకరణ..

**రొళ్ల, నవంబర్ 24 :**

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసిస్తూ సోమవారం మండల పరిధిలోని మల్లినమడుగు గ్రామ పంచాయితీ కేంద్రంలో సమన్వయ కర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వం కనువిప్పు చేసేలా ఈకార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలకు పునాది రాళ్లు వేయగా అందులో 5 మెడికల్ కాలేజీలు ప్రారంభమయ్యాయన్నారు పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారన్నారు.కూటమి ప్రభుత్వ మెడలు వంచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీపీపీ విధానం రద్దుకు కోటి సంతకాల సేకరణ కార్యాచరణ చేపట్టిందన్నారు.2029లో వైఎస్సార్సీపీ కార్యకర్తల పాలన ప్రారంభం కాబోతోందని జగన్ 2.0 కి రథసారథులు కార్యకర్తలే అన్నారు.రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టుతారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు యంజారప్ప,పంచాయతీ కన్వీనర్ నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ రామన్న,మాజీ సింగల్ విండో అధ్యక్షులు సంతోష్,యువజన విభాగం అధ్యక్షుడు మను,ప్రచార కార్యదర్శులు శంకరప్ప, రంగనాథ్ స్థానిక నాయకులు శ్రీనివాస్,రెడ్డప్ప,మూర్తి నాగరాజు,రంగనాథ,తదితరులు పాల్గొన్నారు.



రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న నాయకులు రైతు సేవ కేంద్రం సిబ్బంది

## రైతులకు సబ్సిడీ ఉలవలు పంపిణీ

### జడ్పీటీసీ ఉమేష్..

**అగళి, నవంబర్ 24:**

మండలంలోని రైతులకు 80 శాతం రాయితీతో ఉలవలను జడ్పీటీసీ ఉమేష్,వ్యవసాయ అధికారి నాగరాజు సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏవో నాగరాజు మాట్లాడుతూ అగళి మండలానికి 250 క్వింటాళ్ళు ఉలవలు వచ్చినాయని మండలం లోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఉలవలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.10 కేజీల బస్తా పూర్తి ధర 560 రూపాయలు కాగా 80 శాతం రాయితీ తో 448 రూపాయలు పోను రైతు వాటా కింద 20 శాతం 112 రూపాయలు చెల్లించాలని అన్నారు. ఉలవలు పంట పప్పు ధాన్యాలకి సంబంధించింది కావడం తో విత్తడం ద్వారా నేలలో నత్రజని శాతం పెరుగుతుందన్నారు. అదేవిధంగా నేలల్లో ఉండే వివిధ రకాల పోషకాలు మొక్కకు లభించి నేల సారం పెరుగుతుందని తెలిపారు.అవసరమైన రైతులు మాత్రమే ఈ ఉలవలను తీసుకొని పంట వేసి ఈ రబీ సీజన్ లో కచ్చితంగా పంట నమోదు చేసుకోవాలని కోరారు.అవసరమైన రైతులు మాత్రమే తీసుకొని పంటలు వేసి నేలను సారవంతం చేసుకోవాలి అని అన్నారు,ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్,నియోజకవర్గ కల్చరల్ సెల్ అధ్యక్షులు రాజన్న,మాజీ సర్పంచ్ శివలింగప్ప,రైతులు,రైతు సేవ కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు హులికుంటలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం

*మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న ..*

**రోళ్ల, నవంబర్ 24 :**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు మేరకు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు అన్నదాత సుఖీభవ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఆవినకుంట గ్రామము లో హులికుంట గ్రామము నిర్వహిస్తునట్లు మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న తెలిపారు. కావున మండలంలోని నాయకులు కార్యకర్తలు ఆ గ్రామ పంచాయతీకి సంబంధించిన నాయకులు. కార్యకర్తలు యూనిట్ కన్వీనర్ బూతు కన్వీనర్ క్లస్టర్ కో క్లస్టర్ మండలంలోని అనుబంధ సంఘ నాయకులు బిజెపి జనసేన నాయకులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



ఇళ్ల ముందే మురుగు నీరు నిల్వ ఉన్న దృశ్యం

## మురుగు నీటితో కంపుకొడుతున్నా పట్టించుకోని పంచాయతీ సిబ్బంది

### పేరుకు మాత్రమే స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం

**పెద్దకడబూరు, నవంబర్ 24 :**
పెద్దకడబూరు గ్రామంలోని 1వ వార్డులో ఆర్సీఎం చర్చి పక్కన డ్రైనేజీ మురుగు నీరు నిల్వ ఉండి కంపువాసన కొడుతున్నా గ్రామ పంచాయతీ పట్టించుకోవడం లేదను చుట్టు పక్కల ఉన్న కుటుంబాలు సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారి వెంబడి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, సకాలంలో డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టక పోవడం, డ్రైనేజీ చెత్తాచెదారంతో నిండపోవడంతో మురుగు నీరు తమ ఇళ్ల ముందుకు వస్తున్నాయని తెలిపారు. మురుగు నీరు వెళ్లేందుకు సరియైన డ్రైనేజీ లేకపోవడంతో తమ ఇళ్ల ముందు పారిశుద్ధ్యం పూర్తిగా లోపించిందని ఆరోపించారు. మురుగు నీరు నిల్వ ఉండడంతో దోమలు అధికమై చుట్టు పక్కల ఉన్న కుటుంబాలు అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం తూతూ మంత్రంగా ఫోటోలకు ఫోజులు ఇవడానికే అధికారులు సరిపోతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి 1వ వార్డులోని నెలకొన్న మురుగు నీటిని తొలగించాలని డిమాండ్ చేశారు.

# అన్నదాత సుఖీభవ ద్వారా రైతన్నలకు చేయూత

### టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి

**పెద్దకడబూరు, నవంబర్ 24 :**
అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందజేసి కూటమి ప్రభుత్వం చేయూతనిస్తుందని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం, బసలదొడ్డి, కల్లుకుంట, కంబదహాల్ గ్రామాలలో సోమవారం వ్యవసాయ మండల అధికారిణి సుచరిత ఆధ్వర్యంలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహించారు. పెద్దకడబూరులో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న, కోడిగుడ్ల ఏసేపు, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు రైతన్న కోసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని లక్ష్మీపేటలో ప్రతి ఇంటికి వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా చేకూరిన లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. అలాగే చిన్నతుంబళం గ్రామంలో సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ టౌన్ అధ్యక్షులు నర్సింహులు రైతన్న కోసం కార్యక్రమం ద్వారా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పంపిన అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి పత్రాన్ని అందజేశారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు పండించటం, వ్యవసాయంలో టెక్నాలజీని ఉపయోగించటం, ఫుడ్ ప్రాసెసింగ్ , పాడి పరిశ్రమ, చేపల పెంపకం, పట్టు పరిశ్రమ, బిందు సేద్యం , ఉద్యాన పంటల వైపు ప్రోత్సహించడం, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం గురించి మరియు ప్రభుత్వం నుంచి రైతులకు అందుతున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం వారం రోజులపాటు వ్యవసాయ మరియు అనుబంధ శాఖ సిబ్బంది అందరూ గ్రామాలలో పర్యటించి ప్రతి వ్యవసాయ కుటుంబాన్ని దర్శించి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 3వ తారీఖున ప్రతి రైతు సేవా కేంద్రాలలో వారం రోజుల పాటు రైతులతో చర్చించిన అంశాలను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఐదు సంవత్సరాల కొరకు వ్యవసాయ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, సొసైటీ డైరెక్టర్ గోనుమాను నరసన్న, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ ఆర్గనైజింగ్ మండల సెక్రటరీ జాలవాడి ముక్కన్న, చిన్నతుంబళం టీడీపీ నాయకులు వీరేష్ గౌడ్, డీలర్ శ్రీనివాసులు, అధిక సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి



పెద్దకడబూరులో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



చిన్నతుంబళంలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప. కల్లుకుంటలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు. బసలదొడ్డిలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహిస్తున్న టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున




చార్లెస్ డార్విన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

## జెడ్పీ పాఠశాలలో జీవ పరిణామ దినోత్సవ వేడుకలు

**పెద్దకడబూరు, నవంబర్ 24 :**
పెద్దకడుబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ బాబు ఆధ్వర్యంలో సోమవారం జీవ పరిణామ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ముందుగా పాఠశాల ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ బాబు చార్లెస్ డార్విన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఇలాంటి వేడుకలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఇలాంటి దినోత్సవాలు నిర్వహించడం వల్ల విద్యార్థులు ఆధునిక విజ్ఞానాన్ని పెంపొందించుకుంటారని తెలిపారు. అలాగే జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు శంకరయ్య మాట్లాడుతూ నేటి సమాజంలో గూడు కట్టుకుపోయిన మూఢనమ్మకాలు, అంధ విస్వాసాలు ఆధునిక విజ్ఞానం గడపగడపకు చేరుకోవడంతో రాజ్య మేలుతున్నాయన్నారు. చార్లెస్ డార్విన్ తన జీవ పరిణామ సిద్ధాంతం ద్వారా విజ్ఞానంతో ప్రపంచాన్ని కొత్త పుంతలు తొక్కించారని అంతవరకు జీవుల పుట్టుకకు ఉన్న పాత భావనలు తొలగిపోయి కొత్త భావనలకు నాంది పలికాయన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు రామాంజనేయులు మాట్లాడుతూ జీవులు తమ తరాలలో అర్జించిన కొత్త లక్షణాలు జన్యువులు ద్వారా కొత్త తరాలకు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతోపాటు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



భారత రాజ్యాంగ 76వ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

## ఘనంగా సెమీ భారత రాజ్యాంగ 76వ దినోత్సవ వేడుకలు

**ఎమ్మిగనూరు , నవంబర్ 24 :**
పట్టణంలోని బీసీహాస్టల్‌లో పూలే అంబేద్కర్ ఐడియాలజీ కోఆర్డినేటర్ ఏసీ దేవదానం అధ్యక్షతన సెమీ భారత రాజ్యాంగ 76వ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహనీయులైన పూలే అంబేద్కర్ చిత్రపటాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు భారత రాజ్యాంగంలో ఉన్న హక్కులన్నీ ప్రతి విద్యార్థి చదువుకొని హక్కులను కాపాడుకోవాలని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులందరి మీద ఉన్నదని ఏసీ దేవదానం అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో భారత రాజ్యాంగ పీఠికను చదివించారు హాస్టల్ వార్డెన్ అజీమ్ విద్యార్థులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ శాసనసభ్యులు కె. చెన్నకేశవ రెడ్డి

## వివాహ వేడుకలో పాల్గొన మాజీ ఎమ్మెల్యే కె. చెన్నకేశవ రెడ్డి

**ఎమ్మిగనూరు , నవంబర్ 24 :**
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు శాంతిరాజు రాజు కుమారుడు దేవదానం, పరిమళ వివాహ వేడుకలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు కె. చెన్నకేశవ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నందవరం మండలం హాలహర్వి గ్రామంలో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొన్న ఆయన నూతన వధూవరుల దాంపత్య జీవితం సుఖశాంతులు, ఐశ్వర్యంతో నిండాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ అధికారి ప్రతినిధి నారాయణ రెడ్డి, సావిత్రమ్మ, సర్పంచ్ తిమ్మప్ప, నిఖిల్ చక్రవర్తి, వెంకటేష్, రవి, జిగిరియా, నాగరాజు, వెంకటేష్, బజారి, అబ్రహాం, నాగరాజు, శ్రీనివాసులు, ప్రకాశం, జయరాజు, హానోకు, ఇజ్రాయెల్, దస్తగిరి, బుజ్జీ, ఆనంద్, దావిదు, సామియలు, తిప్పన్న, హాలహర్వి గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా ఏర్పాటుకు దీక్షలకు ఎమ్మార్పీఎస్ మద్దతు

### దీక్షా శిబిరం వద్ద సంఘీభావం ..

**ఆదోని, నవంబర్ 23:**
ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదోని పట్టణంలోని బీమాస్ కూడలిలో గత కొద్దిరోజులుగా దీక్ష చేస్తున్న పెద్ద హరివాణం మండలం, ఆదోని జిల్లా సాధన సమితికి ఆదోని నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ మద్దతు ప్రకటించింది. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్ బండారి గిద్దయ్య ఆధ్వర్యంలో 50 మంది ఎంఆర్పిఎస్ కార్యకర్తలు జెండాలు చేతపట్టి మున్సిపల్ మైదానం నుండి బయలుదేరి దీక్షా శిబిరం వరకు ర్యాలీగా వెళ్లి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు మాదిగ జిల్లా నాయకులు పి ఎస్ విరేష్ మాదిగ జిల్లా నాయకులు ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్ గిద్దయ్య మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం నాలుగు మండలాలుగా ప్రకటించాలని అదేవిధంగా ఆదోనిని కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆదోని డివిజన్ పరిధిలోని మారుమూలం గ్రామీణ ప్రాంతాలు జిల్లా కేంద్రం కర్నూలుకు వంద కిలోమీటర్లు పైగా దూరం ఉన్నాయని తమ యొక్క పనుల కోసం ప్రజలు కర్నూలుకు పోవాలంటే ఇబ్బందులు తప్పడం లేదని తెలియజేశారు. ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయడానికి ఆదోని డివిజన్ కేంద్రంలో అన్ని రకాల మౌలిక వసతులు ఉన్నందున ఆదోని చుట్టుపక్కల ఉన్నటువంటి నియోజకవర్గాలను కలుపుకొని కొత్త జిల్లాగా ఏర్పాటు చేసి ప్రజల యొక్క ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఆదోని కొత్త జిల్లాగా ఏర్పడితే జిల్లాస్థాయి కార్యాలయాలు ఏర్పడంతో ఇక్కడ ఉన్నటువంటి ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని, వ్యాపారాలకు ప్రోత్సాహం లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన సమితి, పెద్ద హరివనం మండల సాధన సమితి నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు ఆదోని టౌన్ ఇన్చార్జి గుమ్మల బాలస్వామి హాజరు మాజీ పట్టణ అధ్యక్షులు మాధస్ జగన్ మాదిగ ఆదోని టౌన్ కో కన్వీనర్జీ దత్తు మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ అధికార ప్రతినిధి నరసింహులు మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎం కిరణ్ మాదిగ ఎమ్మెస్ పి టౌన్ నాయకులు ఎం శాంతరాజు మాదిగ మాదాస్ తిప్పన్న మాదిగ పరమేష్ మాదిగ శివ నకుల రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ ఆనంద్ రామకృష్ణ నాగరాజు అనిల్ మాదిగ గిరి.ఇంచార్జ్ కాంతరాజు, రామంజి, నాగరాజ్ ,అంజి ,నరసన్న, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



దీక్ష శిబిరంలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



ఊరేగింపుగా వస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## వెంకుబాయ్ కన్నుమూత

**ఆదోని, నవంబర్ 23:**
నిగర్వి, నిరాడంబరరాలు, సత్యాన్వేషి, మృదుభాషి మృదు స్వభావి, ఆధ్యాత్మికవేత్త, మానవతా మూర్తి, మంచికి మారుపేరుగా నిలిచిన వసుదైక కుటుంబీకురాలు రసపుత్ర వెంకుబాయ్ సోమవారం సాయంకాలం స్వర్గస్తురాలయ్యారు. ఈమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అందులో ఒకరు భజన కళాకారులు మృదుస్వభావి రసపుత్ర హనుమాన్ సింగ్, మరొకరు వీరాసింగ్. ఈమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. వెంకుబాయి మృతి పట్ల భజన కళాకారులు రంగస్థలం కళాకారులు, కళాపోషకులు, మిత్ర బృందం సంతాపం తెలిపారు. హనుమాన్ సింగ్ కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని కోరుకుంటూ వారి మాతృమూర్తి మరణానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# రోడ్డు భద్రత పై అవగాహనకు హెల్మెట్, ఆటో ర్యాలీ

### జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్..

**ఆదోని, నవంబర్ 23:**
కర్నూలు జిల్లా కేంద్రంలో ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించేందుకు హెల్మెట్, ఆటోల ర్యాలీని కర్నూలు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే విధంగా అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హెల్మెట్ ధరించి అవగాహన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ అవగాహన ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుండి ప్రారంభమై కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్,కలెక్టరేట్ మీదుగా సి. క్యాంపు సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియాతో మాట్లాడుతూ రోజు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా కర్నూలు ట్రాఫిక్ పోలీసులు రోడ్డు ప్రమాదాలు జరిగిన ఆడియోలను ఆవిష్కరించామన్నారు. రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్ ధరించి ఉంటే చనిపోకుండా బతికి బయటపడే అవకాశం ఉండేదేమో అనే విధంగా భాధితుల కుటుంబాలు చెప్పడం జరిగిందని, ఆ రోడ్డు ప్రమాదాల విడియోలతో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ భాధ్యతగా హెల్మెట్ ధరించాల్సిందేన్నారు. మొదటి సారిగా జరిమానాలు విధించకుండా హెల్మెట్ ధారణపై అవగాహన కల్పిస్తామన్నారు. తర్వాత కౌన్సిలింగ్ చేస్తామన్నారు. రాబోయే రోజులలో ద్విచక్ర వాహనదారులు ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్లను ధరించాల్సిందేనన్నారు. అందరూ హెల్మెట్లు కోనుగోలు చేసి బైకులు నడిపే విధంగా, హెల్మెట్లు వినియోగించే విధంగా సమయం ఇస్తామన్నారు. సాయంత్రం వేళల్లో పట్టణంలోని రద్దీ ప్రాంతాలు, ట్రాఫిక్ జంక్షన్ లలో రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన విడియోలతో పోలీసులు ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. రోడ్డు ప్రమాదాల విడియోలను చూసి ఆ భయంతోనైనా ద్విచక్రవాహనదారులు హెల్మెట్ లు ధరించి బైక్ లు నడిపేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గించేందుకు గట్టిగా కృషి చేస్తామన్నారు. రోడ్డు భద్రత పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు , అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పౌరుడు తన భద్రతకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు, ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు చేపడుతున్నారన్నారు. ఈ అవగాహన ర్యాలీ లో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ , సిఐలు మన్సురుద్దీన్, విక్రమసింహా, తేజా మూర్తి, చంద్రబాబునాయుడు, మధుసుధన్ రావు, పార్థసారథి, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సై లు, ట్రాఫిక్ పోలీసులు, సివిల్ , ఎఆర్ , ఆయా షోరూం యువకులు, ఆటోల డ్రైవర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్. మోటార్ సైకిల్ నడుపుతున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



లేఖ చూసుతున్న సిపిఐ నాయకులు

## భగత్ సింగ్ న్తగర్ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

**బద్వేల్, నవంబర్ 24:**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ నగర్ నివాసులకు ప్రభుత్వం వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చెయ్యాలని, అదేవిధంగా మౌలిక సదుపాయాలు కల్పించి కాలనీ అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కోరారు. ఈ మేరకు ఆయన సీఎంకు లేఖ రాశారు. విజయవాడ దాసరి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బద్వేల్ ఏరియా ఇంచార్జి వి.వీరశేఖర్, బద్వేల్ పట్టణ సహాయ కార్యదర్శి పి.నాగరాజు పాల్గొన్నారు.

## అమరావతి జర్నలిస్ట్ హౌసింగ్ ప్రాజెక్ట్ అమలుపై ప్రభుత్వం సానుకూల స్పందన

**అమరావతి, నవంబర్ 24:**
అమరావతి జర్నలిస్టు హౌసింగ్ ప్రాజెక్ట్ పై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ( జిఏడి – పొలిటికల్, ఐపిఆర్ ) ముఖేష్ కుమార్ మీనా సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల కోసం సిఆర్డీఏ ఆధ్వర్యంలో బహుళ అంతస్థుల గృహ సముదాయాన్ని నాలుగు కేటగిరీలలో నిర్మించే నిమిత్తం 30 ఎకరాల భూమిని మందడం, తుళ్లూరు పరిధిలో అమరావతి హౌసింగ్ సొసైటీకి కేటాయించటం జరిగింది. దానిని తిరిగి సిఆర్డీఏకు అప్పగిస్తూ సిఆర్డీఏ ఆధ్వర్యంలోనే ప్రాజెక్ట్ నిర్మించాలని సొసైటీ గతంలో ప్రభుత్వాని కోరింది.

# తొలి విప్లవకారుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

### ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 220వ జయంతి వేడుకలు.. అఖిల భారత రెడ్డి సంఘంరాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి..

**ప్రొద్దుటూరు, నవంబర్ 24 :**
స్వాతంత్ర సమరయోధులు తెలుగు తొలి విప్లవకారుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని బ్రిటీష్ వారిని ఎదిరించి వారికి ముచ్చెమటలు పట్టించిన వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని అఖిల భారత రెడ్డి సంఘము రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా మహిళా అధ్యక్షురాలు కందుల వాసంతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రొద్దుటూరు పట్టణంలోని వివేకానంద క్లాత్ మార్కెట్ ఎదురుగా ఉన్న స్వాతంత్ర సమరయోధులు, ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి 220 వ జయంతి వేడుకలు నిర్వహించి విగ్రహమునకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, కందుల వాసంతి రెడ్డి లు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యాన్ని తెలుగు తొలి విప్లవ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఎదిరించాడన్నారు. తొలిస్వాతం త్ర్యఉద్యమానికి 100 సంవత్సరాల ముందే దేశస్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిని ఎదిరించి వారికి ముచ్చెమటలు పట్టించిన వ్యక్తి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని అన్నారు. ఈయన 1800 సంవత్సరం నవంబర్ 24వ తేదీన కర్నూలు జిల్లా కోయిలకుంట్లలో పెద్ద మల్లారెడ్డి దంపతులకు జన్మించారన్నారు. 1847 ఫిబ్రవరి 22వ తేదీన జిల్లేటి వద్ద బహిరంగంగా నరసిం హారెడ్డిని బ్రిటీష్ ప్ర భుత్వం ఉరి తీసింది అని వారు ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్రం కోసం పోరాడే విప్లవకారులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా 1877 వరకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తలని కోయిలకుంట్ల కోటలో ఉరి కొయ్యకు వేలాడదీశారని వారు గుర్తుచేశారు. అలాంటి గొప్ప విప్లవకారుని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు మీద పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసిందన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి జయంతి ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల ఉప మండల అధ్యక్షులు అసం దస్తగిరిరెడ్డి, రెడ్డి, రేనాటి సంఘము కోశాధికారి కోట ఓబుల్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు ఆర్య రమణారెడ్డి, మల్లెల దశరధరామిరెడ్డి,సి. మాధవరెడ్డి, భూమిరెడ్డి పల్లె రామకృష్ణారెడ్డి, యన్. రామ గోవిందరెడ్డి, కర్నాటి నాగేంద్ర రెడ్డి తదితరులుపాల్గొన్నారు.



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్నఅఖిల భారత రెడ్డి సంఘంరాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి



గుడిపాడు గ్రామంలో రైతన్న క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు

## గుడిపాడులో రైతన్న మీ కోసం కార్యక్రమం

### ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఏవో అమర్నాథ్ రెడ్డి ..

**దువ్వూరు, నవంబర్ 24:**
కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం గుడిపాడు గ్రామంలో నిర్వహించిన టిడిపి మండల కన్వీనర్ రెడ్డి బోరెడ్డి వెంకటరమణ రెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి, ఏవో అమర్నాథ్ రెడ్డిలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం "రైతన్న మీకోసం" వ్యవసాయం లాభసాటిగా చేసేందుకు పంచ సూత్రాలపై అవగాహన కార్యక్రమం ఈనెల 24 నుంచి 29 వరకు రైతన్న మీ కోసం కార్యక్రమంలో వ్యవసాయం లాభసాటి చేసేందుకు పంచ సూత్రాలు ద్వారా రైతులను నేరుగా కలిసి అవగాహన కల్పించడం జరుగుతుంది . ఇందులో భాగంగా ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు వివరించి వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు సాగునీటి పొదుపు మార్కెటింగ్ తగ్గట్టు డిమాండ్ పంటల సాగు, 90 శాతం సబ్సిడీతో డ్రిప్ స్ప్రింక్లర్ పరికరాలు అందజేయడం పంటలకు మద్దతు ధరతో పంట కొనుగోలు వ్యవసాయ యాంత్రీకరణ పొలం పిలుస్తుంది పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకము వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ రైతులకు అండగా ఉందని వివరించి ఆధునిక సాగు పద్ధతులు తెలిపే ఏపీ ఏఐఎంఎస్ యాప్ను రైతులకు డౌన్లోడ్ చేయించి ఎలా ఉపయోగించాలో క్షేత్ర సాయి సిబ్బంది వివరించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి మరియు ఎంపీడీవో వారి సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో కార్యక్రమం అమలు తీరు గుడిపాడు గ్రామంలో పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, భాస్కర్ రెడ్డి మరియు రైతులు గ్రామ ఉద్యాన నాయకురాలు మాధవి. లత పాల్గొన్నారు.



కలెక్టర్ సిరికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

## కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుంటే సమ్మె చేస్తాం

**ఎమ్మిగనూరు , నవంబర్ 24 :**
ఎమ్మిగనూరు మున్సిపల్ పారిశుద్ధ విభాగంలో పనిచేస్తూ చనిపోయిన 13 మంది ఒప్పంద కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని కర్నూల్ లోని ప్రజా ఫిర్యాదుల వేదికలో జిల్లా కలెక్టర్ డాక్టర్ .సిరికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ము నెప్ప, నగర కార్యదర్శి జి. చంద్రశేఖర్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరులో ఫారిశుద్ధ విభాగంలో పనిచేస్తూ చనిపోయిన 13 మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రధాన డిమాండ్ల పరిష్కారం కొరకు ఏఐటియుసి, ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు ఇచ్చి 10 రోజులుగా నిరసనలు, ఆందోళన లు,7 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వలేదని 15 రోజుల లోపు ఈ సమస్య పరిష్కారం చేయకపోతే కార్మిక కుటుంబాలకు మద్దతుగా మున్సిపల్ కార్మికులంతా విధులు బహిష్కరించి సమ్మె చేస్తామని తెలియజేశారు . గత 5 సంవత్సరాల నుండి మున్సిపల్ అధికారులు ఈ సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మె చేయవలసి వస్తుందని సమ్మె జరిగితే ఎమ్మిగనూరు ప్రజలకు తలెత్తేటువంటి అపరిశుభ్ర పరిస్థితులు వలన ప్రజలు కలిగేటువంటి ఇబ్బందులు వచ్చే రోగాలకు మున్సిపల్ అధికారులే బాధ్యత వహించాలని లేదంటే తక్షణమే మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని కార్మికులకు ఉద్యోగాలు ఇచ్చి ఈ సమస్యను పరిష్కరించి ఈ ఉద్యమాన్ని నిలిపివేయలని వారు కలెక్టర్‌కి తెలియజేశారు.

# రైతన్న మీకోసం కార్యక్రమం

### జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్రనాయక్ ..

**మైదుకూరు, నవంబర్ 24:**
మైదుకూరు మండలం అన్నలూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్ర నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జేడీఏ మాట్లాడుతూ రైతును రాజును చేసేందుకు 5 విధానాలతో రాష్ట్ర ప్రభుత్వం వారు కార్యాచరణ అమలు చేపట్టారని అందులో నీటి భద్రత (రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎగరాకు సాధ్యమైనంత వరకు సాగునీటిని అందించే దిశగా ప్రాజెక్టులు చేపడుతున్నామని) డిమాండ్ ఆధారిత పంటలు (మారుతున్న కాలం కొద్ది మనం సాగు చేసే పంటలు కూడా మారాలని రాగులు ,జొన్నలు మరియు కొర్రలు వండి చిరుధాన్యాలకు డిమాండ్ బాగా ఉందని రైతులు వాటి సాగించే దిశలో కూడా ఆలోచించాలని సూచించారు )అగ్రిటెక్ (టెక్నాలజీ పరంగా ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి వచ్చే సేవలు అందించాలన్న ముఖ్య లక్ష్యంతో రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ పథకంలో భాగంగా యూనిక్ ఐడీలను నమోదు చేశారని ఎవరైనా చేయించుకోని వారు ఉంటే మీ సమీపం లోని రైతు సేవ కేంద్రం వద్దకు వెళ్లి చేయించుకోగలరని ఇకనుంచి ప్రభుత్వం వారు చేపట్టే ఏ పథకం అయినా ఈ ఫార్మర్ మినిస్ట్రీ యూనిక్ ఐడి ల ద్వారానే చేస్తారని తెలియజేయడం జరిగింది). ఫుడ్ ప్రాసెసింగ్ (రైతులకు సాగు చేసిన పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలని దీని కోసం ప్రభుత్వం వారు 13 వేల కోట్ల రూపాయల పెట్టుబడులతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఆమోదం కొరకు రెడీగా ఉన్నాయని తెలియజేశారు.



రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న జెడిఎ చంద్రనాయక్

**ప్రభుత్వం నుంచి మద్దతు ..**
(ఇందులో భాగంగా రైతులకు పెట్టుబడి సాయంలా అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ కింద రెండు విడుదల్లో ఒక్కొక్కరికి 14న 46 లక్షల 86వేల 838 మంది రైతు కుటుంబాలకు మొత్తం 6310 కోట్లు ఇచ్చామని అలాగే ప్రకృతి ద్వారా నష్టపోయిన రైతులకు ఉపశమనంగా ప్రధాన పంటలకు సుమారు 8000 వరకు నష్టపరిహాన్ని ప్రత్యేకంగా పెంచామని అలాగే అప్పటి మార్కెట్ ధరను బట్టి ప్రభుత్వం వారు ఎప్పటికప్పుడుకి తగు చర్యలు తీసుకుంటూ మద్దతు ధర గ గురించి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులుఎం కృష్ణమూర్తి , మైదుకూరు మండల వ్యవసాయ అధికారి ఈ. బాల గంగాధర్ రెడ్డి , మైదుకూరు మండల తహసిల్దార్ మైదుకూరు రాజసింహ నరేంద్ర , సచివాలయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తొట్టిగారిపల్లె వైద్యాధికారి వినయ్ కుమార్

## వైద్యుల అనుమతి లేకుండా మందుల వాడకం ప్రమాదకరం

### తొట్టిగారిపల్లె వైద్యాధికారి వినయ్ కుమార్.

**బద్వేల్, నవంబర్ 24:**
చిన్నచిన్న జబ్బులకు ఎక్కువ మోతాదులో యాంటీబయటిక్ మందులను వాడటం ,అలాగే వైద్యుడు అనుమతి లేకుండా తీసుకున్నట్లయితే ప్రమాదకరమని, తొట్టిగారి పల్లె వైద్యాధికారి వినయ్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలో సోమవారం తిమ్మరాజు పల్లె పాఠశాలలో ప్రపంచ %ూవీ=% అవగాహన వారోత్సవాలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, మన శరీరంలో కూడా వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటుందన్నారు. ఈ మందులు త్వరగా బాగవ్వాలని స్వంతంగా వాడినట్లయితే, మన శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గి, అనారోగ్యం కలుగుతుందన్నారు .జలుబుకు సిరప్ ను స్వంతంగా వాడకూడదన్నారు. వ్యాధిని బట్టి వైద్యుడు మందులను రాసి ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలను శుభ్రంగా పెట్టుకోవాలన్నారు. లార్వాను పూర్తిగా నిర్మూలిస్తే దోమలను పూర్తిగా అరికట్టవచ్చు అన్నారు. గ్రామంలో జ్వరాలు, లార్వా సర్వేలు చేస్తున్నామన్నారు. మండలంలో ఎలాంటి జబ్బులు జ్వరాలు రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్ధన్ రావు, ఏఎన్ఎం నారాయణమ్మ, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, ఆశలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు రూ.1.40 లక్షలు చెక్కులు పంపిణీ

**అగళి, నవంబర్ 24 :**
గతంలో 2014 నుండి 2019వరకు తెలుగుదేశం ప్రభుత్వం లో చేసిన పనులకు 21 శాతం కింద విత్ హెల్డ్ డబ్బులను వెండర్ అకౌంట్ నుంచి మండల పరిషత్ అభివృద్ధి అధికారి అకౌంటుకు బదిలీ చేసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఖాతా నుండి లబ్ధిదారులకు దాదాపు రూ,ఒక లక్ష 40,000 జిల్లా పరిషత్ సభ్యులు ఉమేష్, మండల కన్వీనర్ శ్రీ తిప్పేస్వామి, మండల అభివృద్ధి అధికారి గంగాధర్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేసారు. ఈ నిధులు 2014 నుండి 2019 వరకు చేసిన పనులకు ఈ నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎ పి ఓ మంజునాథ్ తెలిపారు. అప్పుడు లబ్ధిదారులు ఎవరనేది తెలియక వెండర్ అకౌంట్ కు బదిలీ చేసి అమౌంట్ అలాగే ఉంచి ఆ వెండర్ ల అకౌంట్ నుండి ఎంపీడీవో అకౌంట్ కు బదిలీ చేసి ఎంపీడీవో ఖాతా నుండి నేరుగా లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఎ పి ఓ మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ రాజేంద్ర ప్రసాద్,ఏపీవో మంజునాథ్,టెక్నికల్ అసిస్టెంట్లు ఈరప్ప, దేవగిరి,రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ లు,సంబంధిత లబ్ధిదారులు పాల్గొన్నారు



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎంపీడీవో, నాయకులు



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎంపీడీవో, నాయకులు



మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఆహ్వానపత్రిక అందిస్తున్న ఆలయ నిర్వాపకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఆనంద రెడ్డి

## కూటమి ప్రభుత్వంతోనే రైతుల అభివృద్ధి

**రామకుప్పం, నవంబర్ 24:**
రైతులు అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర నేత మునస్వామి, టిడిపి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ,ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బందార్లపల్లి పంచాయతీ గడ్డురు గ్రామంలో వ్యవసాయ శాఖ, సిరకల్చర్, ప్రకృతి వ్యవసాయం, పశుసంవర్ధక శాఖలు రైతులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వచ్చే పంటలను సాగు చేయాలన్నారు. రైతుల పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర, కొనుగోలు, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు అందించారన్నారు. పశువుల పెంపకంతో పాల ఉత్పత్తిని పెంపొందించాలన్నారు. పట్టుగూళ్ల రైతులు మల్బరీ సాగుకు అధిక ప్రాధానత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కామరాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, రెస్కో వైస్ చైర్మన్, డైరెక్టర్ విశ్వనాథ్, సతీష్,సింగల్ విండో చైర్మన్ రఫీ, జనసేన భాస్కర్, సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహవిద్యార్థులకు వ్యాధులపై అవగాహన

### వైద్య సిబ్బంది..

**అగళి, నవంబర్ 24 :**
స్థానిక బీసీ బాలుర వసతి గృహం లో సోమవారం విద్యార్థులకు వైద్యసిబ్బంది అంటువ్యాధుల పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు, సోమవారం వైద్యసిబ్బంది వసతి గృహానికి వెళ్లి విద్యార్థులకు ఆరోగ్యం పట్ల పలు సలహాలు సూచనలు తెలియపరిచారు, ముఖ్యంగా దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, తదితర వ్యాధులు సోకే ప్రమాదం ఉందని అన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, హాస్టల్ చుట్టూ మురికి నీళ్లు నిలవకుండా చూసుకోవాలని దోమలు కుడితే ఒకరి నుంచి మరొకరికి వ్యాధి సోకుతుంది అన్నారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి సమీవుల్లా, సూపర్వైజర్ జయమ్మ, హెల్త్ అసిస్టెంట్ సుందరయ్య,హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సూచనలిస్తున్న ఆరోగ్య సిబ్బంది, వార్డెన్ సికిందర్ బాష



విద్యార్థులకు సూచనలిస్తున్న ఆరోగ్య సిబ్బంది, వార్డెన్ సికిందర్ బాష

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి మంత్రి ఆనంకి ఆహ్వానం

**బద్వేల్, నవంబర్ 24:**
ఈనెల 27 ,28 వ తేదీలలో బద్వేల్ మున్సిపాలిటీ తెలుగు గంగ కాలనీలో నూతనంగా ఆవిష్కరించిన శ్రీ సీతారామ స్వామి దేవాలయం లో శ్రీ సీతా ,లక్ష్మణ, హనుమత్సమేత శ్రీ రామచంద్రస్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవానికి దేవాదయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ని నెల్లూరు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్వగృహంలో ఆహ్వాన పత్రికను తెలుగు గంగ సీతారా మ స్వామి దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ఇంచార్జ్ కె. రితీష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మల ను ఆహ్వానించారు. అనంతరం తెలుగు గంగ రామాలయ కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ నుంచి కళ్యాణ మండపం, సిసి రోడ్లు కు సంబంధించి నిధులు విడుదల గురించి నియోజకవర్గ సమన్వయకర్త యువ నాయకుడు రితిష్ రెడ్డిని అడగగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తో చర్చించి కోటి రూపాయలు నిధులు మంజూరయ్యేందుకు కృషి చేస్తానని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇవ్వడంతో ఆలయ కమిటీ సభ్యులు రితీష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పాపుదిప్పు మల్లికార్జున రెడ్డి, బద్వేల్ పట్టణ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి, మాజీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు పో న్నవోలు. సాంబశివారెడ్డి, కాంట్రాక్టర్అంకిరెడ్డి, కృష్ణారెడ్డి, విశాలాంధ్ర రిపోర్టర్అనిల్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, బోవిల్ల.టీచర్ సుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ఉప్పతి. జయన్న తదితరులు పాల్గొన్నారు.



విపిఆర్ దంపతులను కలిసిన జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి

## విపిఆర్ దంపతులను కలిసిన జడ్పీ సీఈవో

**నెల్లూరు, నవంబర్ 24:**
నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులను సోమవారం నాడు నూతన జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల ఆయనను జిల్లా పరిషత్‌కు కొత్త సీఈవోగా ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో నగరంలోని విపిఆర్ నివాసానికి వచ్చిన ఆయన విపిఆర్ దంపతులను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి దంపతులు మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందించాలని సూచించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



నిరసన తెలుపుతున్న విశ్వ హిందూ పరిషత్ భజరంగ్ దళ్ కార్యకర్తలు

## అరసవిల్లి గోశాలలో లేగదూడ మృతి

### విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు నిరసన ..

**శ్రీకాకుళం, నవంబర్ 24:**
శ్రీకాకుళం పట్టణ సమీపంలో పురాతన పుణ్యక్షేత్రం అరసవిల్లి యందు గోశాలలో లేగ దూడ మృతి సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.దీంతో సోమవారం విశ్వహిందూ పరిషత్ బజరంగ దళ్ కార్యకర్తలు నిరసన తెలిపారు.చిన్నపాటి గోశాలలో 13 గోవులు ఉన్నాయి.వాటి సంరక్షణ అధికారులు గాలికి వదిలేసిన వైనం వెలుగులోకి రావడంతో జిల్లాకు చెందిన విశ్వహిందూ పరిషత్ - బజరంగ్ దళ్ కార్యకర్తలు నిర్వాహకులకు,ఆలయ ఈవో కు అనేకసార్లు ఫిర్యాదు చేశారు.కొన్ని నెలల గడిచిన పట్టని విధంగా వ్యవహరించడం పుంగనూరు జాతికి చెందిన లేగ దూడ మృతి చెంది, కనీసం వాటిని వెటర్నరీ డాక్టర్లతో పోస్టుమార్టం కూడా చేయకుండా ఇంద్ర పుష్కరిణి ఒడ్డున పాతిపెట్టారు.ఈ విషయం పై విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటి పై ఆలయ ఈవో మాట్లాడుతూ శాశ్వతమైన గోశాల నిర్మాణ పనులు చేపడుతున్నామని , ఇటువంటి సమస్యలు మరల పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉత్తరాంధ్ర ప్రాంత సహకార దర్శి సింహాద్రి ఫల్గుణ రావు, ఉత్తరాంధ్ర ప్రాంత బజరంగ్ దళ్ సంయోజక్ ( కన్వీనర్) రావాడ రాజశేఖర్, శ్రీకాకుళం జిల్లా బజరంగ్ దళ్ సంయోజక్ కొయ్యాన కిరణ్ కుమార్, జిల్లా దుర్గా వాహిని సంయోజక్ సింహాద్రి హైందవి, లబ్బరాజు, కస్ప అమర్నాథ్ ధర్మాన రాజేష్, సురేంద్ర,వంశి కొత్తకోట సాయి, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు భక్తులు ప తదితరులు పాల్గొన్నారు



,ఆలయ ఈవోను నిలదీస్తున్న విశ్వ హిందూ పరిషత్ భజరంగ్ దళ్ కార్యకర్తలు

## యర్రగుడి,శీర్పి, నరసాపురం టీడీపి గ్రామ కమిటీల పకటన

### మంత్రి పయ్యావుల కేశవ్‌కు రుణపడి ఉంటాం....

**బెళుగుప్ప, నవంబర్ 24:**
బెళుగుప్ప మండలం పరిధిలోని యర్రగుడి, శీర్పి,నరసాపురం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులను ఆయా గ్రామ నాయకులతో కలిసి, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు తిప్పయ్య, మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, మురళి,రాధాకృష్ణ, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ మండలంలోని 19 పంచాయతీలు ఉండగా అన్ని గ్రామపంచాయితీలలో కూడా ఆ గ్రామాలకు చెందిన నాయకులతో కలసి కమిటీలు ఏర్పాటు చేశారు. యర్రగుడి గ్రామ కమిటీ అధ్యక్షులుగా చాపిరి చిరంజీవి,నరసాపురం గ్రామ కమిటీ అధ్యక్షులు గా చిన్న పల్లప్ప, శీర్పి పంచాయితీ కమిటీ అధ్యక్షులుగా మాదినేని శ్యాంసుందర్, లతో పాటు కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎంపికైన చిరంజీవి, శ్యాంసుందర్, చిన్న పల్లప్ప మాట్లాడతూ మంత్రి పయ్యావుల కేశవ్ కు రుణపడి ఉంటామన్నారు.



యర్రగుడి టీడీపీ అధ్యక్షులు చాపరి చిరంజీవి



నరసాపురం టిడిపి అధ్యక్షులు చిన్న పల్లప్ప



శీర్పి పంచాయితీ కమిటీ అధ్యక్షులు శ్యాంసుందర్

జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మండల కన్వీనర్ నరసాపురం ప్రసాద్, సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, మురళి, రాధాకృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపారు.మా పై ఎంతో నమ్మకం ఉంచి బెళుగుప్ప గ్రామ కమిటీ టీడీపీ అధ్యక్షులు గా నన్ను ఎన్నుకున్నందుకు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ కు రుణపడి ఉంటామని , జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్యకు కృతజ్ఞతలు , నూతనంగా గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవమైన వారు తెలిపారు.....

# అన్నదాత సుఖీభవ అందడంతో రైతన్నల హర్షం

### కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం..
### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు..
### సత్కరించిన వేమూరి దొరస్వామి నాయుడు ..

**ఉదయగిరి(వింజమూరు), నవంబర్ 24:**
అన్నదాత సుఖీభవ అందడంతో రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని అన్నారు. సోమవారం వింజమూరు మండల పరిధిలోని చంద్ర పడియ గ్రామంలో మండల కన్వీనర్ నర్సారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు చెరువు అధ్యక్షులు వేమూరి దొరస్వామి నాయుడు నేతృత్వంలో రైతన్న సేవలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ,ప్రవీణ దంపతులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చెరువు అధ్యక్షులు దొరస్వామి నాయుడు పార్టీ కార్యాలయంలో అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ముందుగా, మాతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ అందిన రైతులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని రైతన్నలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో నెలకొని ఉన్న చిన్న చిన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే సురేష్ ఆదేశాలు ఇచ్చారు.

అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రెండు విడతలుగా ప్రతి రైతు ఖాతాలో 14 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు విడతల ద్వారా 4000 అందించగా రాష్ట్ర ప్రభుత్వం పదివేల రూపాయలను అందించిందని తెలిపారు. మరో విడతలో 6000 రూపాయలు రైతులకు అందించడం జరుగుతుందన్నారు. సబ్సిడీ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్, వ్యవసాయ పనిముట్లను అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న 12 సొసైటీల ద్వారా రైతులకు 270 రూపాయలకే యూరియా బస్తా అందిస్తున్నారన్నారు. ఎక్కడ యూరియా కొరత లేదని ఇది వైసీపీ నాయకుల సృష్టి అని తెలిపారు. వారి పత్రిక ద్వారా ఫేక్ ప్రచారం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఉన్న 149 చెరువుల్లో తుఫాన్ ప్రభావంతో నీరు చేరిందని, రైతులు పంటలను సాగు చేసుకుంటున్నారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తుంది అని తెలిపారు. అదే గ్రామం నుండి వెళుతున్న



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ,ప్రవీణ దంపతులు , నాయకులు

ఆర్టీసీ బస్సు లోనికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రవేశించి మహిళలతో మాట్లాడారు. ఉచిత బస్సు ప్రయాణం గురించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. చంద్రన్న ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని, ఆర్టీసీ బస్సు ప్రయాణం సులభతరంగా ఉందని, ఆనందం వ్యక్తం చేశారు.మహిళలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రైతులకు సొసైటీ ద్వారా యూరియా అందజేశారు.

అంతకుముందు గ్రామస్తులు, రైతులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దంపతులకు ఘన స్వాగతం పలికి శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. భారీ ఎత్తున బాణా సంచాలు కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్,క్లస్టర్ ఇంచార్జ్, చేబ్రోలు వసంతరావు, కో క్లస్టర్ ఇంచార్జ్ మాలేపాటి మాల్యాద్రి, ఉప సర్పంచ్ కాటం రమణారెడ్డి, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, వెంగప నాయుడు,వెంకటనారాయణబి అంకయ్య, చిన్నబయ్య, తమి దల విజయ్, సర్పంచ్ దాట్ల రమణారెడ్డి, మాజీ సర్పంచ్ దాట్ల కృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు కోడూరు నాగిరెడ్డి, గని శ్రీనివాసులు, దుద్దుగుంట శ్రీనివాసులురెడ్డి, గంగపట్ల హాజరత్, బో రెడ్డి హాజరత్ రెడ్డి, వేమూరి లక్ష్మీనారాయణ, అధికారులు, ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి,ఏడి శేషగిరి, ఏవో వాసు, హెచ్ ఓ షకీల్, ఆర్ ఐ, ఇమ్రాన్ ఖాన్, వీఆర్వో, మేరవలి, పంచాయతీ కార్యదర్శులు, రామారావు, జయలక్ష్మి, సచివాలయం సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.





ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ,ప్రవీణ దంపతులు, రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# రైతును రాజును చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### రైతన్న మీకోసం కరపత్రాల పంపిణీ..
### మండల కన్వీనర్ గురువారెడ్డి..

**ఉదయగిరి(దుత్తలూరు) నవంబర్ 24:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం ప్రతినిత్యం పాటుపడుతున్నారని , రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణను అమలు చేశారని టిడిపి మండల కన్వీనర్ ఉండేల గురవారెడ్డి అన్నారు.మండల కేంద్రమైన దుత్తలూరు మండలం లోని బైరవరం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ,ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి రైతన్న మీకోసం కరపత్రాలను పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.చిరుధాన్యాలు అయినటువంటి రాగులు జొన్నలు సజ్జలు కొర్రలు వంటి సాగు మరింత పెరగాలని ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకునేలా వ్యవసాయ అధికారులు సూచనలు అందించాలన్నారు. రైతుల కోసం



రైతన్న మీకోసం కరపత్రాల పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ గురువారెడ్డి



రైతన్న మీకోసం కరపత్రాల పంపిణీ చేస్తున్న మండల కన్వీనర్ గురువారెడ్డి

సబ్సిడీపై కిసాన్ డ్రోన్ లను అందజేస్తుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీతో డ్రిప్పు స్పింకులర్లను అందజేస్తుందన్నారు. 13 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఉండే ప్రతి రైతుకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా రెండు విడతల్లో ఒక్కొక్కరికి 14 వేలు వంతున రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందన్నారు.

పాడి రైతుల కోసం పశుగ్రాసాల పెంపకం, గోకులం షెడ్లు, పశువుల దాన పంపిణీ ఆరోగ్య పరిరక్షణకు అన్ని రకాల కేసులు ఇంటి వద్దకే వచ్చి పశు వైద్య సిబ్బంది పాడి రైతులకు అవగాహనలు కల్పించడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ప్రతి హామీని అమల్లోకి తీసుకొని వచ్చామని గడిచిన 17 నెలల కాలంలో సూపర్ సిక్స్ ని సూపర్ హిట్ చేశామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవానికి ఇల్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ప్రతి ఒక్కరూ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో %వఇ% సొసైటీ అధ్యక్షులు అన్నపురెడ్డి వెంగల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి దయానందం, మండల వ్యవసాయ అధికారి %ఎష్ట్ర% మదన్ మోహన్, గ్రామ వ్యవసాయ సహాయకులు %ంని%.సుహాప్, %ఎ%.దినేష్, బైరవరం నీటి సంఘాల అధ్యక్షుడు లెక్కల వెంకటరెడ్డి ,వెంకట కృష్ణారెడ్డి ,మాలకొండ రెడ్డి , రాచవారి పల్లి గ్రామ అధ్యక్షుడు బాణా భాస్కర్ రెడ్డి,పశు సంవర్ధిక సహాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాలువపల్లిలో కోటి సంతలకాల సేకరణ

### వైసిపి జిల్లా నాయకులు త్రిలోక్ రెడ్డి..
### గ్రామ సర్పంచ్ పెద్దన్న..

**బెళుగుప్ప, నవంబర్ 24 :**
బెళుగుప్ప మండలం పరిధిలోని కాలువపల్లి గ్రామంలో సోమవారం జిల్లా నాయకులు త్రిలోక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పెద్దన్న ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు చేపట్టిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు త్రిలోక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పెద్దన్న ఉరవకొండ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాలతో ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం వలన జరిగే నష్టాలు, కష్టాల గురించి ప్రజలకు వివరించారు. గత వైసిపి ప్రభుత్వంలో 17 నూతన మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే తమ పిల్లల భవిష్యత్తు వైద్య విద్య అంధకారంగా మారుతుందని ప్రజలకు వివరించారు.దీన్ని వ్యతిరేకిస్తూ వైసిపి కోటి సంతకాల సేకరణ చేపట్టిందని, ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలంటూ ప్రజలను కోరుతూ సంతకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ నాయకులు త్రిలోక్ రెడ్డి, సర్పంచ్ పెద్దన్న, మల్లారెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాలువపల్లిలో కోటి సంతకాల కార్యక్రమం చేపట్టిన జిల్లా వైసీపీ నాయకులు త్రిలోక్ రెడ్డి, సర్పంచ్ పెద్దన్న



ఆర్థికసాయం అందిస్తున్న నాయకులు

## కాకర్ల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

**ఉదయగిరి(కలిగిరి), నవంబర్ 24 :**
కలిగిరి మండలంలోని కృష్ణారెడ్డిపాలెం పంచాయితీ పరిధిలోని రాజుపాలెం ఎస్సీ కాలనీలో నివసిస్తున్న గుర్రం వెంకటయ్యకు కళ్ళు పూర్తిగా కనిపించక జీవనం సతమాతమవుతూ, ఆర్దిక ఇబ్బందులు ఉన్న విషయమును స్థానిక నాయకుల ద్వారా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలిసింది. ఈ విషయాన్ని తెలిసిన వెంటనే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హృదయపూర్వకంగా స్పందించి, బాధిత కుటుంబానికి సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు.కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయంగా రూ.5,000 మొత్తాన్ని గుర్రం వెంకటయ్యకు అందజేసి, వారి కష్టకాలంలో తోడుగా నిలిచిన ఎమ్మెల్యే సేవాభావమును గ్రామస్తులు కొనియాడారు.





విద్యార్థినికి బహుమతి అందిస్తున్న దృశ్యం
వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న బ్యాంకు సిబ్బంది

## ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**రోళ్ల, నవంబర్ 24 :**
రోళ్ళ మండలం రత్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ట్రాన్సాక్షన్ అనాలిస్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ,బెంగళూరు వారు ఆర్థిక సహాయము తో సి ఎస్ ఆర్ నిధులు 1.70 లక్షల రూపాయలు వ్యయం తో 1000 సామర్థ్యం తో ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. 1000 లీటర్స్ సామర్థ్యం కల్గిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంబించి ఈ రెండు ప్లాంట్స్ వల్ల 200 మంది విద్యార్థులకు త్రాగు నీరు అందుబాటులోకి వచ్చాయని ఎం ఇ ఓ శ్రీధర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీ జె ప్రతాప రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో సత్య సాయి,అనంతపురము జిల్లా లలో ఉన్న అన్ని మండలాలో ఉన్న అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల లో మౌలిక సదుపాయాలు కల్పించి లో మా ట్రస్ట్ కృషి చేస్తుంది అని అన్నారు.ఈ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఆర్ బి ఐ మాజీ రీజనల్ డైరెక్టర్ శ్రీ ఎస్ ఎం ఎన్ స్వామి రిబ్బన్ కట్ చేశారు,స్వామి విద్యార్థులు చిన్న తనము లో ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని కోరారు, మూఢనమ్మకాలు తో జీవించ కుండా శాస్త్రీయ పద్ధతిలో ప్రతి విషయం ను అవగాహన చేసుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో రోళ్ళ ఎం ఈ ఒ శ్రీధర్ స్కూల్ హెడ్ మాస్టర్ రవీంద్ర కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేమ విఫలమై.. గొంతు కోసుకొని యువకుడి ఆత్మహత్యాయత్నం

**గుడిబండ, నవంబర్ 24:**
మండల పరిధిలోని మోపురుగుండు గ్రామానికి చెందిన వీరరామప్ప కుమారుడు రామాంజనేయులు(23) తన ప్రేమ విఫలం కావడంతో చాకుతో గొంతు కోసుకొని ఆత్మహత్య యత్నం చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన రామాంజనేయులు గత మూడు సంవత్సరాల నుండి హిరెతుర్పి గ్రామానికి చెందిన అంబిక గిరి వాసు కుమార్తె మౌనికను ప్రేమించాడు. ఈ అమ్మాయికి 25 వేల రూపాయలు విలువగల సెల్ ఫోన్, రెండు లక్షల రూపాయల విలువ గల బంగారు గొలుసును సైతం చేయించి ఇచ్చినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది.ఇంకో వారంలో వీరు ఇరువురికి పెళ్లికి సంబంధించి పెద్దలు మంచి మాట సైతం జరిగింది అయితే మౌనిక ఆదివారం రాత్రి కర్ణాటక రాష్ట్రానికి చెందిన యువకుడితో వెళ్లిపోగా మృతుడు రామాంజనేయులు తన జీవిత మీద విరక్తి చెంది స్థానిక సంత మార్కెట్లో చాకుతో గొంతు కోసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక వైద్య చికిత్స అందించి సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప కారు సహాయంతో మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందించారు మెరుగైన వైద్య చికిత్స కోసం బెంగళూరు రామయ్య ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా ఆ అమ్మాయి కనబడుట లేదని తల్లీ దండ్రులు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రామాంజనేయులు

# విడుదలకు ముందే పెద్ది రికార్డులు




విడుదలకు ముందే రికార్డులను తన ఖాతాలో వేసుకుంటోంది 'పెద్ది'. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. దానికి కారణం ఇటీవల విడుదలైన 'చికిరి చికిరి' పాటనే. ఈ పాట రికార్డు స్థాయిలో వ్యూస్‌ను సొంతం చేసుకుంటోంది. 16 రోజుల్లో అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్ల వ్యూస్‌ను (10 కోట్ల వ్యూస్) సొంతం చేసుకున్నట్లు టీమ్ తాజాగా తెలిపింది. దీంతో రామ్‌చరణ్ అభిమానులు సంబరపడుతున్నారు. మరోవైపు ఈ పాటలోని హుక్‌స్టెప్ కూడా బాగా వైరలవుతోంది. దీన్ని ఏకంగా సోషల్ మీడియాలో 5 లక్షల మందికి పైగా రీక్రియేట్ చేసినట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. ఇన్‌స్టా, యూట్యూబ్‌లో కలిపి ఇంతమంది దీన్ని రీల్స్ చేసినట్లు వెల్లడించింది. అలాగే హీరో నితిన్ కుమారుడు కూడా ఈ పాటకు చేతులు కదుపుతూ ఎంజాయ్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. చికిరి చికిరి... అంటూ సాగే ఈ సాంగ్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వరపరచగా, మోహిత్ చౌహాన్ ఆలపించారు. బాలాజీ సాహిత్యం అందించారు. ఇందులో జాన్వీకపూర్ అచ్చియ్యమ్మగా కనిపించనున్నారు.

# నటి శ్రద్ధాకపూర్‌కు గాయం




నటి శ్రద్ధాకపూర్ ప్రస్తుతం 'ఈతా'లో నటిస్తోన్న సందర్భంగా ఇటీవల ఈ సినిమా షూటింగ్‌లో ఆమె కాలుకు గాయమైంది. దీంతో అభిమానులు ఆందోళన చెందారు. తాజాగా తన హెల్త్ అప్‌డేట్‌ను శ్రద్ధా పంచుకున్నారు. విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒక అభిమాని గాయం ఎలా ఉందని పోస్ట్ పెట్టగా దానికి ఆమె రిప్లై ఇచ్చారు. 'పెద్ద దెబ్బ ఏం కాదు.. కాలి కండరానికి దెబ్బ తగిలి కొంచెం ఫ్రాక్చర్ అయింది. డాక్టర్లు విశ్రాంతి తీసుకోమన్నారు. నేను క్షేమంగానే ఉన్నా. త్వరలోనే మీ ముందుకు వస్తాను' అని చెప్పారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో 'ఈతా' తెరకెక్కుతోంది. ఇటీవల నాసిక్‌లో ఒక భారీ సెట్ వేసి షూటింగ్ నిర్వహిస్తుండగా శ్రద్ధా కాలికి గాయమైంది. భారీ కాస్ట్యూమ్స్ ధరించి డ్యాన్స్ వేస్తుండగా ప్రమాదం జరిగింది. ఎడమ కాలుకు గాయం కావడంతో షూటింగ్‌ను కొన్ని రోజులు నిలిపివేశారు . ఈ సినిమా కోసం ఆమె 15 కిలోల బరువు పెరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి.

# సంక్రాంతి రేసునుంచి తప్పుకున్న నవీన్ పొలిశెట్టి



యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, మీనాక్షీ చౌదరి జంటగా మారి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం అనగనగా ఒక రాజు. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్య దేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ప్రమోషనల్ కంటెంట్ అంతా మంచి ఆదరణను అందుకున్నాయి. ఎన్నో ఏళ్లగా ఈ సినిమా రిలీజ్ కోసం ఎదురుచూస్తూ ఉంది. ఎట్టకేలకు వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రాజుగారు దిగుతున్నారు అంటూ మేకర్స్ ప్రకటించారు. దీంతో అందరూ ఈ సినిమా కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ మధ్యనే నవీన్ పోలిశెట్టి ప్రమోషన్స్ తో అదరగొట్టాడు. అయితే అది కూడా మూడునాళ్ళ ముచ్చటగా మారిపోయింది. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సంక్రాంతి బరిలో కూడా రాజుగారు రావడం లేదని తెలుస్తోంది. చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు, ప్రభాస్ ది రాజా సాబ్, రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, విజయ్ జన నాయగన్, శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి లైన్ లో ఉన్నాయి. ఇక ఇన్ని సినిమాలతో పోటీ తట్టుకోలేక రాజుగారు డ్రాప్ అయ్యారని, సంక్రాంతి రేసు నుంచి నవీన్ తప్పుకున్నాడని వార్తలు వస్తున్నాయి. అందుకే ప్రమోషన్స్ కూడా మధ్యలోనే ఆపేశారని సమాచారం. త్వరలోనే ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా తెలపనున్నారట. మరి ఇందులో నిజమెంత అనేది తెలియాల్సి ఉంది.





# కెవిఎన్ ప్రొడక్షన్స్‌లో రావిపూడి

ఈతరం దర్శకుల్లో దర్శకుడు అనిల్ రావిపూడి వినోదం ప్రధానంగా ఆయన సినిమాలుంటాయి. ఈ ఏడాది సంక్రాంతికి వెంకటేశ్‌తో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్నారు. వచ్చే ఏడాది మెగాస్టార్ చిరంజీవితో 'మన శంకర వరప్రసాద్‌గారు' సినిమాతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే తాజాగా ఆయన గురించి ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతుంది. దక్షిణాదిలో భారీ సినిమాలు చేస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్‌లో ఓ సినిమా చేయబోతున్నారని వార్తలొచ్చాయి. ఆ వార్తలు నిజమే అన్నట్లు ఆదివారం అనిల్ రావిపూడి పుట్టినరోజు సందర్భంగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టడంతో ఈ కాంబోలో సినిమా ఖాయమని క్లియర్ అయింది. అయితే ఇందులో హీరో ఎవరు? అనే వివరాలు వెల్లడించలేదు. ఇదే బ్యానర్‌లో చిరంజీవి - బాబీ కొల్లి సినిమా, యష్, విజయ్ ప్రాజెక్టులు ఉన్నాయి. అలాగే పవన్‌కల్యాణ్, లోకేశ్ కనకరాజ్ కాంబోలో కూడా ఓ సినిమా ఉంటుందని టాక్ నడుస్తోంది.

# ఫిబ్రవరి 13న స్వయం భూ

భారీ అంచనాలతో నిర్మాణం

ఒక సినిమా.. రెండు సంవత్సరాల కష్టం.. పదుల సంఖ్యలో సెట్స్.. వేల సవాళ్లు..' అంటూ 'స్వయంభు' విడుదల తేదీని ప్రకటించారు హీరో 'నిఖిల్'. ఆయన ప్రధానపాత్రలో భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. సంయుక్త, నభా నటేశ్ కథానాయికలు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 13న విడుదల కానున్నట్లు తెలుపుతూ వీడియో విడుదల చేశారు. హీరో నిఖిల్ సిద్దార్థ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న పీరియడ్ వార్ యాక్షన్ డ్రామా 'స్వయంభు' మరోసారి వార్తల్లోకి వచ్చింది. కొంతకాలంగా చిత్ర బృందం నుంచి ఎలాంటి అప్డేట్ రాకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహంలో ఉన్నారు. అయితే , ఈ రోజు మేకర్స్ చిత్రం విడుదల తేదీని ప్రకటించారు. 'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నిఖిల్ ఇప్పుడు మళ్లీ పాన్ వరల్డ్ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. మొదటిసారి దర్శకుడిగా మారుతున్న భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ డ్రామా వచ్చే ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. సినిమా మొత్తం ఎనిమిది భాషల్లో విడుదల కానుంది. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం, చైనీస్, స్పానిష్, అరబిక్ భాషలలో మూవీని రిలీజ్ చేయనున్నారు. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని టీమ్ వెల్లడించింది. విడుదల తేదీ ప్రకటించిన సందర్భంగా, మేకర్స్ 'రైజ్ ఆఫ్ స్వయంభు' అనే స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. ఇందులో చిత్రంలోని భారీ స్కేల్, యుద్ధ సన్నివేశాలు, పీరియడ్ సెట్లు, నిఖిల్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ వీడియోతో చిత్రం పై ఉన్న హైప్ మరింత పెరిగింది. త్వరలో ప్రమోషన్లు పెద్ద ఎత్తున ప్రారంభం కానున్నాయి. ఈ చిత్రంలో సమ్యుక్తా, నభా నటేష్ హీరోయిన్లుగా కనిపించనున్నారు. ఇద్దరి పాత్రలు కూడా ప్రత్యేకంగా డిజైన్ చేసినట్టు సమాచారం. ఈ భారీ చిత్రాన్ని పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత టాగూర్ మధు ఈ సినిమాను ప్రెజెంట్ చేస్తున్నారు. సినిమాటోగ్రఫీ కె.కె. సెంథిల్ కుమార్ కాగా, ఇప్పటికే భారీ చిత్రాలకు కెమెరా వర్క్ అందించిన ఆయన విజువల్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ కానున్నాయి. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. యుద్ధ నేపథ్యం, భారీ సెట్స్, ఇంటెన్స్ కథ, పాన్-వరల్డ్ విడుదల ..ఈ అంశాలన్నీ కూడి 'స్వయంభు'ను నిఖిల్ కెరీర్‌లో అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. విడుదల తేదీ అనౌన్స్‌మెంట్ తర్వాత పోస్టర్లు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2026 ఫిబ్రవరి వరకు కొత్త అప్డేట్లు, పోస్టర్లు, ట్రైలర్లు వరుసగా విడుదలయ్యే అవకాశం ఉంది.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.